ఈనాడు
కర్నూలు
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు

ఓ పట్టుపట్టారు....




తండ్రి భూమా శేఖర్‌రెడ్డితో చిన్ననాటి బ్రహ్మానందరెడ్డి

- గ్రామీణ, అర్బన్‌లో పసుపు రెపరెపలు
- వైకాపా అడ్డాగా పేరుగాంచిన గోస్పాడులోనూ ఆధిక్యం

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నిక ఘన విజయంతో తెదేపా శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. నంద్యాల, గోస్పాడు మండలాల్లో అనుకున్నట్లుగానే లోతులు అన్వేషించి పట్టు సాధించారు. ఇక పట్టణంలో అయితే ఓ పట్టుపట్టారనే చెప్పాలి. భూమా బ్రహ్మానందరెడ్డికి వచ్చిన మెజార్టీ 27,466 ఓట్లల్లో అత్యధికంగా పట్టణంలో 20,310 మెజార్టీ వచ్చింది. తెదేపా చేపట్టిన అభివృద్ధి, కొన్ని సామాజిక వర్గాల ఓట్లు వన్‌సైడ్(ఏకపక్షంగా) పడ్డాయని ఇట్టే అర్థమవుతోంది. పట్టణంలో 150 బూత్‌లలో తెదేపాకు 61,357 ఓట్లు రాగా, వైకాపాకు 41,037 ఓట్లు లభించాయి. నంద్యాల రూరల్‌లో 47,386 ఓట్లకు గానూ 41,512 ఓట్లు పోలయ్యాయి. రూరల్‌లో ఉన్న మొత్తం 57 కేంద్రాల్లో తెదేపాకు 23,058, వైకాపాకు (మిగతా 2లో)

తెదేపాకు ఫిదా



భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 మెజార్టీ




- ఉత్కంఠకు తెరదించుతూ.. నంద్యాలలో సైకిల్ పాగా
- ఏకధాటిగా 18 రౌండ్లల్లో మెజార్టీ
- ఒక్క రౌండ్‌లో స్వల్ప మెజార్టీతో సరిపెట్టుకున్న వైకాపా
- పదో రౌండ్ ఫలితాలతో బయటకు వెళ్లిపోయిన శిల్పా
- 27,466 భారీ మెజార్టీ సొంతం చేసుకున్న బ్రహ్మానందరెడ్డి
- ఆనందోత్సాహాల్లో అభిమానులు, కార్యకర్తలు

కర్నూలు: రాష్ట్రం అంతా ఒక్కసారి మన జిల్లా వైపు చూసేలా చేసిన ఉప ఎన్నిక గెలుపు పందేలతో రూ.కోట్లు చేతులు మారాయి. తెదేపా-వైకాపా అధినేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు తిష్ట వేసి ప్రత్యేక దృష్టి పెట్టిన పరిస్థితి. నరాలు తెగే ఉత్కంఠ నెలకొల్పిన ఈ ఎన్నికలు తెదేపా శ్రేణులకు మహదానందాన్ని అందించాయి. అభివృద్ధి మంత్రంతో దూసుకెళ్లిన సైకిల్‌కు పట్టం కట్టాయి. నంద్యాలలో తెదేపా ఐదోసారి పాగా వేసింది. ఓటర్లు తెదేపాకు బ్రహ్మరథం పట్టారు. ఏకంగా 27,466 ఓట్ల భారీ మెజార్టీని అందించారు. నంద్యాల మండలం, పట్టణం , గోస్పాడు మండలాల్లో ఊహించని విధంగా ఆధిక్యం తెదేపా కూడగట్టింది. ఈ ఫలితాలతో 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ తెదేపాకే ప్రజలు మొగ్గుచూపుతున్నారన్న సంకేతం వచ్చిందని ఆ పార్టీ నాయకులు అభివర్ణిస్తున్నారు.

తొలి రౌండ్ నుంచే...

ఉప ఎన్నిక లెక్కింపు ఉదయం 8 గంటలకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించారు. నంద్యాలలో మొత్తం ఓట్లు 2,18,858 కాగా, 1,73,187 ఓట్లు పోలయ్యాయి. 255 ఓట్లు తపాలా బ్యాలెట్ ఉండగా, 39 తిరస్కరణ కాగా మిగిలిన వారిలో ఒక్కరూ ఓటు వినియోగించుకోలేదు. దీంతో తొలి రౌండ్ కంటే ముందు ప్రాధాన్యం ఇచ్చే బ్యాలెట్ ఓట్లు ఒక్కటీ పోలవ్వలేదు. తొలి రౌండ్ నంద్యాల రూరల్ గ్రామాలతో మొదలవ్వగా 10,213 ఓట్లు లెక్కించారు. ఇందులో తెదేపాకు 5,447 రాగా, వైకాపాకు 4,279 ఓట్లు వచ్చాయి. దీంతో తొలిరౌండ్‌లో తెదేపాకు 1198 ఓట్ల మెజార్టీ వచ్చింది. అక్కడి నుంచి వైకాపాకు అవకాశమే ఇవ్వకుండా ఆకాశమే హద్దుగా తెదేపా మెజార్టీలతో గెలుపు బావుటా ఎగురవేసింది. నంద్యాల పట్టణంలోని వార్డులున్న 3, 4, 5, 6 రౌండ్లలో అత్యధికంగా మెజార్టీ తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి సాధించారు. గోస్పాడు మండలంలోని దీబగుంట్ల గ్రామంలో వచ్చిన మెజార్టీ వైకాపా ఒక్క 16వ రౌండ్‌లో 654 ఓట్లు స్వల్ప మెజార్టీ సాధించింది. రౌండ్ రౌండ్‌కు ఊపుమీద ఉన్న తెదేపా 19 రౌండ్లకు 97,076 ఓట్లు రాగా, వైకాపాకు 69,610 ఓట్లు (మిగతా 2లో)



తెదేపా	56.05%
వైకాపా	40.19%
కాంగ్రెస్	0.97%
నోటా	0.71%
మిగతా పార్టీలు, స్వతంత్రులు మొత్తం	2.08%

భూమా	రౌండ్	శిల్పా
5,477	1	4,279
10,639	2	7,679
17,279	3	11,232
23,744	4	14,091
30,719	5	17,654
36,880	6	20,483
41,739	7	24,795
46,175	8	28,883
50,484	9	32,313
55,126	10	35,469
59,352	11	39,091
64,981	12	43,450
70,671	13	47,685
75,843	14	51,870
81,892	15	55,630
86,555	16	60,947
91,688	17	65,095
96,155	18	69,056
97,076	19	69,610

11వ శాసన సభ్యుడిగా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల, న్యూస్‌టుడే: ఇంత వరకు నంద్యాల నుంచి పది మంది శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. భూమా బ్రహ్మానందరెడ్డి 11వ శాసనసభ్యుడిగా ఎన్నికై శాసనసభలో అడుగు పెట్టనున్నారు. 1952లో ఏర్పడిన నంద్యాల నియోజకవర్గం నుంచి మొదటిసారి మల్లు సుబ్బారెడ్డి గెలుపొందారు. ఆ తర్వాత 1962 లోనూ ఆయనే గెలుపొందారు. 1955లో జి. రామిరెడ్డి, 1959లో జి.వెంకటరెడ్డి, 1967లో నబీ సాహెబ్, 1972, 1978లో బొజ్జ వెంకటరెడ్డి, 1983లో ఎం.సంజీవరెడ్డి, 1985, 1994, 1999లలో ఎన్‌ఎండీ.ఫరూక్, 1989లో వి.రామనాథ్‌రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. భూమా నాగిరెడ్డి పదో ఎమ్మెల్యేగా 2014వ ఎన్నిక కాగా ఆయన మరణంతో ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికలతో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందారు. ఈయన 11వ శాసన సభ్యుడిగా శాసన సభలో అడుగు పెట్టనున్నారు.

తెదేపాను ఏకతాటిపైకి తెచ్చిన దంగల్

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల సమరం జిల్లా తెదేపాను ఏకతాటి పైకి తెచ్చింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి నంద్యాల ఎన్నికల గెలుపు కోసం సమష్టి కృషి చేశారు. అన్ని నియోజకవర్గాల తెదేపా నాయకులు, ఎమ్మెల్యేలు, ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, ఎంపీ టీజీ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఇతర ముఖ్యులు నెలరోజులకు పైగా నంద్యాలలో మకాం వేసి వార్డుల బాధ్యతను, గ్రామాల పర్యవేక్షణ స్వీకరించి తెదేపా విజయానికి సహకరించారు. ముఖ్యమంత్రి జిల్లా తెదేపా నాయకులంతా ఒకే లక్ష్యంతో పనిచేసేందుకు వీలుగా ప్రోత్సహించారు. కుడా ఛైర్మన్, జిల్లా అధ్యక్షుడిగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కేఈ ప్రభాకర్‌కు రాష్ట్ర ఐడీసీ ఛైర్మన్ పదవి, ఫరూక్‌కు ఎమ్మెల్సీ, నౌమాన్‌కు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారు. దీంతో నాయకులు మరింత ప్రోత్సాహంతో పనిచేశారు. రాష్ట్ర మంత్రులు పది మంది నంద్యాలలోనే ప్రచారం నిర్వహించారు. జిల్లాలోని తెదేపా నాయకులను కూడగట్టుకుని వ్యూహాత్మకంగా వ్యవహరించారు. తెదేపా బాధ్యులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తెదేపా విజయం కోసం కృషి చేశారు. దీంతో విభేదాలు కనమరుగయ్యాయి. జిల్లాలో (మిగతా 2లో)

భూమా కుటుంబమంతా ప్రజా సేవకే

- మంత్రి అఖిల ప్రియ

నంద్యాల గ్రామీణ, న్యూస్‌టుడే: నంద్యాల నియోజకవర్గ ప్రజలు భూమా బ్రహ్మానందరెడ్డికి మంచి మెజార్టీ ఇచ్చి నాన్న నాగిరెడ్డిని మళ్లీ బతికించారని రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి అఖిలప్రియ అన్నారు. సోమవారం నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన అనంతరం ఆమె 'ఈనాడు- ఈటీవీ'తో మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రచారం సమయంలో నంద్యాల ప్రజలకు ఒకటే చెప్పాం. మీరు ఓట్లు వేసేది మాకు కాదు, మీ ప్రగతి కోసమేనని వివరించామన్నారు. దివంగత నేత భూమా నాగిరెడ్డి చనిపోయే ముందు రోజు కూడా ముఖ్యమంత్రి వద్ద నంద్యాల అభివృద్ధి గురించే మాట్లాడారన్నారు. ఆ మాట మేరకే ముఖ్యమంత్రి (మిగతా 2లో)



తెదేపాను ఏకతాటిపైకి తెచ్చిన దంగల్

(మొదటిపేజీ తరువాయి) తొలిసారిగా తెదేపాలోని అన్ని రాజకీయ కుటుంబాలు భూమా కుటుంబానికి రాజకీయ పరంగా అండగా నిలిచాయి. జిల్లా పార్టీ శ్రేణులంతా కలసి మెలిసి వైకాపాను ఢీకొనడంలో విజయం సాధించారు. ఇదే స్నేహగీతం కొనసాగించాలని ముఖ్యమంత్రి కూడా సోమవారం సాయంత్రం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే 2019 ఎన్నికల్లోనూ ఇదే లక్ష్యంతో పనిచేయాలన్నారు.

ఆ రౌండ్లలో ఆధిపత్యం రాగానే...గెలుపు ఖాయమైంది

రాష్ట్ర రాజకీయాల్లో నంద్యాల ఎప్పుడూ చర్చనీయాంశమే. ఉత్కంఠ నెలకొన్న ఎన్నికల ఫలితాలు ఊహించని మలుపుతిప్పాయి. ఓట్ల లెక్కింపు తొలుత నంద్యాల గ్రామీణ మండలం నుంచి ప్రారంభమవ్వగా 3, 4, 5, 6 రౌండ్లు వరుసగా తెదేపాకు 3 వేల పైచిలుకు మెజార్టీ కట్టబెట్టాయి. అక్కడి నుంచి పట్టణంలో కౌంటింగ్ ప్రారంభం కాగానే 7, 8, 9 ముఖ్యంగా శిల్పా నివాసం ఉన్న శ్రీనివాసనగర్, సంజీవన్‌గర్, ఎస్సీలు అధికంగా ఉన్న ఎస్బీజీ, డానియేల్‌పురం వంటి చోట్ల సైతం తెదేపాకు 500పై చిలుకు ఆధిక్యత వచ్చింది. పదో రౌండ్‌కు 1486 మెజార్టీ తెదేపాకు రావడంతో ఇక వైకాపా గెలుపు కష్టమని తేలిపోయింది. ఈ విషయం గుర్తించిన అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లి పోయారు. 16వ రౌండ్ మినహా మిగిలిన 18 రౌండ్లూ తెదేపా ఆధిక్యత చాటి రికార్డు సృష్టించింది. మొదటి నుంచి పల్లెలు వైకాపాకు పట్టున్న గ్రామాలుగా అభివర్ణించిన విశ్లేషకుల లెక్కలు ఒక్కసారిగా మారిపోయాయి. నంద్యాల రూరల్, గోస్పాడు మండలాల్లోనూ సైకిల్ జోరు పెంచడమే దానికి కారణం.

ఓ పట్టుపట్టారు....

(మొదటిపేజీ తరువాయి) 16,701 ఓట్లు వచ్చాయి. నంద్యాల రూరల్‌లోనూ 6,357 ఓట్ల ఆధిక్యత కూడగట్టుకుంది. మొదటి నుంచి గోస్పాడుపై వైకాపాకున్న పట్టును దెబ్బతీశారు. దీబగుంట్ల, నెహ్రూనగర్, ఎస్.నాగులవరం, పసురపాడు, కృష్ణాపురం, రాయపాడు మినహా మిగిలిన గ్రామాల్లో తెదేపా పాగా వేసింది. 28,844 ఓట్లున్న గోస్పాడులో 26,192(90.80%) ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ తెదేపాకు 12,801 ఓట్లు రాగా, వైకాపాకు 12,002 ఓట్లు లభించడంతో తెదేపాకు 799 ఆధిక్యం వచ్చింది. 2014లో నాగిరెడ్డికి వైకాపా తరపున నంద్యాల రూరల్‌లో 2,648 ఓట్ల మెజార్టీ వచ్చింది. గోస్పాడులో 757 ఓట్ల మెజార్టీ రాగా, నంద్యాల పట్టణంలో 199 మెజార్టీ భూమా సొంతం చేసుకున్నారు.

స్వతంత్రుల ప్రభావం నాస్తి

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాన పార్టీల గెలుపుపై ఇతర పార్టీలు, స్వతంత్రులు ఎలాంటి ప్రభావం చూపలేకపోయారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ 1382 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలవగా, నోటాకు 1231 ఓట్లు పడ్డాయి. ఇతర పార్టీలు, స్వతంత్రులు కేవలం 5,270 ఓట్లు మాత్రమే సాధించగలిగారు. గత 2014 ఎన్నికల్లో 13,525 ఓట్లు చీల్చి సత్తా చాటిన ఇతరులు, స్వతంత్రులు ఈసారి పూర్తిగా విఫలమయ్యారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నాలుగో స్థానం లభించగా, ఈసారి మూడోస్థానం లభించినా ధరావత్తు కోల్పోయింది. ఎమ్మార్పీఎస్ తరపున భూపనపాటి నరశింహులు మాదిగకు 802 ఓట్లు లభించడంతో నాలుగో స్థానంలో నిలిచారు. రాయలసీమ పరిరక్షణ సమితి తరపున పోటీ చేసిన భవనాశి పుల్లయ్య స్వగ్రామమైన పుసులూరులో ఆయనకు కేవలం 22 ఓట్లు మాత్రమే లభించాయి.



తెదేపా ఫిదా

(మొదటిపేజీ తరువాయి) వచ్చాయి. 27 వేల పైచిలుకు మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీలు పొందిన అభ్యర్థుల్లో నాలుగో అభ్యర్థిగా పేరు సాధించారు. లెక్కింపు ప్రక్రియను మొదటి నుంచి భూమా బ్రహ్మానందరెడ్డి సోదరి నాగమౌనిక, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి పర్యవేక్షించారు. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ కూడా చివరి వరకు ఉన్నారు. పదో రౌండ్‌లో తెదేపాకు ఆధిక్యం వస్తుండటంతో శిల్పా మోహన్‌రెడ్డి లెక్కింపు కేంద్రం నుంచి నిష్క్రమించారు. సాయంత్రం గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని ఆర్వో ప్రసన్న వెంకటేష్, ఎన్నికల అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా భూమా బ్రహ్మానందరెడ్డి.. మంత్రి అఖిల ప్రియతోపాటు తన బంధువర్గంతో కలిసి స్వీకరించారు.

తెదేపా అభివృద్ధి మంత్రం...

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నంద్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నాగిరెడ్డి హామీలను నెరవేర్చే క్రమంలో ఉప ఎన్నికల ప్రకటనకు ముందే రెండుసార్లు నంద్యాలలో పర్యటించారు. సుమారు రూ.1500 కోట్ల పైగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ అభివృద్ధి మంత్రాన్నే ఉప ఎన్నికల ప్రచారంలోనూ ఉపయోగించారు. ఏళ్లనాటి కలగా మారిన రోడ్ల విస్తరణ సైతం చేసి ప్రజల్లో ఓ నమ్మకాన్ని వేశారు. తెదేపా మంత్రులు ఆరుగురు, ఎమ్మెల్యేలు చంద్రబాబు వ్యూహం ప్రకారం పని చేశారు. మరోవైపు ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి నంద్యాలలో 13 రోజులపాటు ఏకధాటిగా ప్రచారం చేసినా ప్రయోజనం సున్నా అనే చెప్పాలి. అప్పటికే అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై వ్యతిరేకత ఉన్నట్లు గుర్తించిన జగన్ తనను చూసి ఓట్లు వేయండి అంటూ అభ్యర్థించినా ఫలితం కన్పించలేదు. పలుసార్లు సభలో నోరుజారి మాట్లాడటమూ కొంపముంచిందనే చెప్పాలి.

సపరివార సమేతంగా....

తల్లిని, తండ్రిని కోల్పోయిన భూమా పిల్లలు ఉప ఎన్నిక ఏకగ్రీవం అవుతుందనుకుని ఎన్నికలో పోటీకి దిగాల్సి వచ్చింది. వైకాపా అభ్యర్థి అదీ తెదేపా నుంచి వైకాపా వెళ్లిన మోహన్‌రెడ్డిని నిలబెట్టడంతో ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు భూమా కుటుంబం పూర్తిగా ప్రచారంలో మునిగిపోయింది. మంత్రి అఖిల ప్రియతోపాటు చెల్లెలు నాగమౌనికారెడ్డి, తమ్ముడు జగత్‌విఖ్యాత్‌రెడ్డి, మేనమామ, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి భార్య ప్రతిమారెడ్డి, పలువురు కుటుంబ సభ్యులు ప్రచారం చేశారు.

హద్దులు దాటిన బెట్టింగులు

- మెజార్టీపై పందేలు
- చేతులు కాల్చుకున్న వైకాపా శ్రేణులు
- రూ.కోట్లలో లావాదేవీలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక విజయంపై కాసిన పందేలు హద్దులు దాటాయి. ప్రధానంగా జిల్లాలో ఒక పార్టీపై రూ.కోట్లలో కాసిన పందేలు హారతి కర్పూరమయ్యాయి. నంద్యాల నియోజకవర్గంలో తెదేపా విజయంపై పలువురు చేసిన బెట్టింగులు కాసులు కురిపించగా.. ఇదే సమయంలో వైకాపా విజయంపై కాసిన పందేలతో పలువురు చేతులు కాల్చుకున్నారు. చాలా ప్రాంతాల్లో గెలుపుపై ఒకటికి ఒకటి చొప్పున పందేలు కాయగా సోమవారం ఓట్ల లెక్కింపు నాటికి మెజార్టీపై పందేలు ఎక్కువగా జరిగాయి. తెదేపాకు 20 వేల మెజార్టీ దాటుతుందని పట్టణానికి చెందిన ఓ వ్యాపారి రూ.30 లక్షలు పందెం కాసి పెద్ద మొత్తంలో డబ్బులు రాబట్టుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఎక్కువగా తెదేపా గెలుపుపైనే ఎక్కువగా పందేలు కాశారు. డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లి, ఆత్మకూరు, కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, బేతంచర్లలో ఎక్కువగా బెట్టింగులు జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో రూపాయికి రూపాయిన్నర చొప్పున పందేలు కాశారు. రూ.500 నుంచి రూ.30 లక్షల వరకు బెట్టింగులు జరిగాయి. తెదేపా గెలుస్తుందని రూ.2 లక్షలు తీసుకుని పందెం కాయడానికి వెళ్తూ చివరి నిమిషంలో ఫోన్ రావడంతో వెనుదిరిగి వచ్చానని.. అనవసరంగా రూ.2 లక్షలు నష్టపోయానని ఒక వ్యక్తి 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు. పట్టణంలోని ఉప్పరిపేట, సుంకులమ్మ వీధి, నూనెపల్లె, ఎన్జీవో కాలనీ, ఆత్మకూరు బస్టాండు, రెవెన్యూ క్వార్టర్సు, బస్టాండు, మెయిన్ బజార్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పందేలు జరిగాయి.

☛ నంద్యాల పట్టణానికి చెందిన ఒక ఆటో మొబైల్ ఉద్యోగి తెదేపాకు 5 వేల మెజార్టీ వస్తుందని రూ.6 లక్షలు పందెం కాసి డబ్బును తన ఖాతాలో వేసుకున్నారు.

☛ పట్టణ శివార్లలోని కాంతినగర్‌కు చెందిన ఒక వ్యక్తి వైకాపా 10 వేల మెజార్టీతో గెలుస్తుందని రూ.13 లక్షలు పందెం కాసి చేతులు కాల్చుకున్నారు.

☛ పట్టణానికి చెందిన బంగారు వ్యాపారి తెదేపా గెలుస్తుందని రూ.10 లక్షలు పందెం కాశారు.

☛ నంద్యాలకు చెందిన ఇద్దరు చోటా నాయకులు ఒకరు లెక్కింపు కొనసాగుతుండగా తెదేపా మెజార్టీ 30 వేలు దాటుతుందని పందెం కాసి రూ.3 లక్షలు పోగొట్టుకున్నారు.

☛ బేతంచర్లకు చెందిన బండల వ్యాపారి ఒకరు వైకాపాకు వచ్చే ఓట్లపై పందెం కాశారు.

భూమా కుటుంబమంతా ప్రజా సేవకే

(మొదటిపేజీ తరువాయి) చంద్రబాబునాయుడు భూమా ఆశయాల మేరకు పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడంతో విజయం సులువుగా సాకారమైందని చెప్పారు. ఈ విజయంతో నంద్యాల ప్రజలు భూమా కుటుంబంపై మరింత బాధ్యత పెట్టారన్నారు. బాధ్యతల నుంచి తప్పుకోకుండా కుటుంబ సభ్యులంతా మరింత కష్టపడి ప్రజల మెప్పు పొందుతామన్నారు. భూమా నాగిరెడ్డి రాయలసీమ సమస్యలపై పోరాడే వారని, తాము కూడా ఆ సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. నంద్యాల అభివృద్ధికి అడ్డుపడుతున్న శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించాలనే కసి కూడా ప్రజల్లో బలంగా ఉండటం వల్ల ఈ మెజార్టీ వచ్చిందన్నారు. వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డి 13 రోజులు నంద్యాలలో మకాం వేసి ప్రచారం చేసినా నంద్యాల ప్రజలు నమ్మలేదన్నారు. పార్టీ మారిన వ్యక్తికి టిక్కెట్ ఇచ్చారని, ఆ వ్యక్తి గతంలో 13 ఏళ్లు అధికారంలో ఉన్నా పట్టణ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లే ఓడించారని వివరించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం




విద్యుత్తు తీగలను తప్పిస్తున్న పోలీసులు

నంద్యాల(ఆళ్లగడ్డ), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం బయట త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఎన్నికల బందోబస్తు వచ్చిన రోబో ఫోర్స్ లెక్కింపు కేంద్రం వద్ద మినీ బస్సులో వెళ్తుండగా పైనున్న క్యారియర్ కేజ్‌కు విద్యుత్తు సర్వీసులు తీగలు తాకాయి. వాటిని వాహనం అలాగే లాక్కుని కొంత దూరం వెళ్లడంతో విద్యుత్తు ముఖ్య తీగలు ఒకదానికొకటి తాకి నిప్పురవ్వలు ఎగిసి పడ్డాయి. అక్కడే ఉన్న డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐ మురళీధర్‌రెడ్డి స్పందించి పోలీసులను అప్రమత్తం చేశారు. వాహానాన్ని ఆపి కట్టె సాయంతో తీగలను తొలగించి ముందుకు పోనిచ్చారు.

డ్రోన్ సాయంతో బందోబస్తు పర్యవేక్షణ

ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. . ఇందులో భాగంగా డ్రోన్ కేమెరాలసాయంతో బందోబస్తు పర్యవేక్షించారు. దీన్ని పైకి ఎగిరేలా చేసి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.



ఇది ప్రజా విజయం

– తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నంద్యాల ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని, ఇది ప్రజా విజయమని తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ నోటి దురుసే వారి పార్టీ కొంపముంచిందని, నంద్యాలలో పోటీ చేసింది శిల్పా మోహన్‌రెడ్డి కాదని, స్వయాన జగనే పోటీ చేశారని ఎద్దేవా చేశారు. ఒక పార్టీ అధినేత 13 రోజులపాటు ఒకే ప్రాంతంలో తిష్టవేసి ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. వైకాపా ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు అభివృద్ధి వైపే నిలిచారని, ఈ విజయాన్ని నంద్యాల ప్రజలకే అంకితం ఇస్తున్నట్లు సోమిశెట్టి చెప్పారు. వైకాపాకు ఇవే చివరి ఎన్నికలని, 2019లో ఆ పార్టీ గల్లంతవుతుందన్నారు. ఉప ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటామని చెప్పిన శిల్పా మోహన్‌రెడ్డి ప్రజాతీర్పును గౌరవించి తక్షణమే రాజకీయాల నుంచి వైదొలగాలని హితవు పలికారు. తెదేపాలో పదవులను అనుభవించి పార్టీకి ద్రోహం చేసిన శిల్పా సోదరులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డిని రెండుసార్లు శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేస్తే పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అందుకే నంద్యాల ప్రజలు వారికి గుణపాఠం చెప్పారన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆకెపోగు ప్రభాకర్, నంద్యాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్న సోమిశెట్టి, మల్లెల తదితరులు

☛ నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపును పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఇంటి వద్ద సంబరాలు నిర్వహించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరయాదవ్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలతో ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక మౌర్యఇన్ హోటల్‌లో పార్టీ నగర అధ్యక్షులు తిరుపాల్‌బాబు ఆధ్వర్యంలో సంబరాలు చేశారు.



కేఈ కృష్ణమూర్తి ఇంటి వద్ద నాయకుల సంబరాలు

జగన్ జంకారు

– మంత్రి ఆదినారాయణరెడ్డి



మంత్రి ఆదినారాయణరెడ్డి

నంద్యాల: తెదేపా విజయం ఎప్పుడో ఖరారైందని గతంలోనే చెప్పాం. 25 వేలకు పైగా మెజార్టీ వస్తుందని కౌంటింగ్‌కు ముందే చెప్పా. అనుకున్నట్లుగా ప్రజలు తీర్పు ఇచ్చారు. నంద్యాలలో తెదేపా అత్యధిక మెజార్టీ వచ్చేందుకు రాష్ట్రంలోని తెదేపా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు శక్తివంచన లేకుండా కృషి చేశారు. మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దేందుకు రూ.1500 కోట్లు ఇవ్వడం జరిగింది. నంద్యాల ఫలితాలు చూసి వైకాపా అధినేత జంకారు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికల్లోనూ తెదేపా ఇదే ఊపుతో ముందుకెళ్తుంది.

ప్రగతి, భూమా అభిమానంతోనే విజయం

– ఎస్వీ మోహన్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే



ఎస్వీ మోహన్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే

తెదేపా సర్కారు నంద్యాలలో చేస్తోన్న అభివృద్ధి, భూమా నాగిరెడ్డిపై ప్రజలకున్న అభిమానం వెరసి నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయానికి కారణమయ్యాయి. భూమా, మా కుటుంబ సభ్యులంతా కలిసి ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డాం. బ్రహ్మానందరెడ్డికి ప్రజలు ఓట్లేసి నాగిరెడ్డిని మళ్లీ బతికించారు. భూమా నాగిరెడ్డి ఆశయ సాధనకు అఖిలప్రియ, బ్రహ్మానందరెడ్డిలతో పాటు మా కుటుంబం కూడా పూర్తి స్థాయిలో పాటుపడుతోంది. నాడు విమర్శించిన ప్రతిపక్ష నేతలు చేసిన శపథాలపై కట్టుబడి ఉండాలి. తెదేపా విజయానికి రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ బాధ్యులందరూ కృషి చేశారు.

ఈసారీ చాలామంది 'నోటా'..

నంద్యాల: గత 2014 ఎన్నికల్లో అభ్యర్థులు నచ్చలేదంటూ 690 మంది నోటా ఉపయోగించారు. ఉప ఎన్నిక కావడంతో ఈసారి నోటా సంఖ్య తగ్గుతుందనుకున్న పెద్దల లెక్క తప్పింది. తటస్థ ఓట్లను లాక్కునేందుకు అభ్యర్థులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయనే చెప్పాలి. అందుకు తార్కాణమే ఓట్ల మెజార్టీలో 'నోటా' నాలుగో స్థానంలో నిలిచింది. మొదటి రౌండ్ నుంచి నోటా ఉపయోగించారు. 19 రౌండ్లలో నోటా ఓట్లు 1,231 పోలయ్యాయి. ప్రతి రౌండ్‌లోనూ సరాసరి 50 ఓట్లుపైగా వస్తున్న నోటా...15వ రౌండ్‌లో 82, 16వ రౌండులో 111, 17వ రౌండ్‌లో 95, 18వ రౌండ్‌లో 96 ఓట్లు అత్యధికంగా నమోదయ్యాయి. నోటా ఇంత అధికంగా ఉపయోగించింది కానాల, పొన్నాపురం, దీబగుంట్ల, గోస్పాడు వంటి గ్రామాల్లో కావడం గమనార్హం.

ఎన్నిక ఫలితం.. పురపాలికపై ప్రభావం

నంద్యాల, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా గెలవడంతో ఆ ప్రభావం నంద్యాల పురపాలక సంఘంపై పడనుంది. ఇప్పటికే 42 మంది కౌన్సిలర్లతో అధిక శాతం కౌన్సిలర్లు తెదేపా వైపు ఉండగా పురపాలక అధ్యక్షురాలు దేశం సులోచన, మరో పది మంది మాత్రమే వైకాపా వైపు ఉన్నారు. ఉప ఎన్నికల్లో వైకాపా ఓటమితో పురపాలక భవితవ్యంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ ఎన్నిక ఫలితంతో వైకాపా వైపు ఉన్న కౌన్సిలర్లు కూడా తెదేపాలోకి దూకే అవకాశం ఉంది. మరి పురపాలక అధ్యక్షురాలు దేశం సులోచన ఒంటరిగా చేసి వ్యూహాత్మకంగా నంద్యాల పురపాలక అధ్యక్ష పీఠాన్ని కూడా తెదేపా దక్కించుకోవాలని ప్రయత్నాలు గతంలో నుంచే చేస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో దేశం సులోచన రాజకీయ భవితవ్యంతోపాటు పురపాలక రాజకీయ మార్పు కూడా ఉండవవచ్చని భావిస్తున్నారు. పురపాలక సంఘ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తరుణంలో ఎలాగైనా అధ్యక్ష పీఠాన్ని దక్కించుకోవాలని తెదేపా చూస్తోంది. ఇక ఈ ప్రయత్నాలు ముమ్మరమయ్యే ఆవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం పురపాలక సంఘంపైనే తెదేపా నాయకుల దృష్టి సారించారు.

గుడ్డు.. 'బ్రహ్మ' గుడ్డా!





నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన భూమా బ్రహ్మానందరెడ్డి చిత్రాన్ని నందికొట్కూరుకు చెందిన చిత్రకారుడు దేశెట్టి శ్రీనివాసులు గుడ్డుపై వేశారు. గుడ్డుకు ఒక పక్క భూమా చిత్రం, మరోవైపు సీఎం నాయకత్వం వర్ధిల్లాలని రాశారు. తెదేపా విజయం సాధించడంతో తాను ఈ విధంగా గుడ్డుపై చిత్రం వేసినట్లు చిత్రకారుడు తెలిపారు.

–న్యూస్‌టుడే, నందికొట్కూరు

ఓటమితో వైకాపా తటపట

● పరాజయానికి సవాలక్ష కారణాలు ● ఫలించని ప్రయోగాలు ● నాయకుల్లో నైరాశ్యం ● పార్టీలో అంతర్మథనం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా భావించి రంగంలో దిగిన వైకాపా చివరకు చతికిలపడింది. సాక్షాత్తు వైకాపా అధినేత నియోజకవర్గంలో 13 రోజుల పాటు వీధి వీధి తిరిగి ప్రచారం చేసినా భారీ తేడాతో ఓడిపోవడం పార్టీ శ్రేణులను కలవరపాటుకు గురి చేసింది. పార్టీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డిని ఎంపిక చేసి కాస్త అట్టహాసంగానే వైకాపా బరిలో దిగింది. ఈనెల 3న జగన్ నంద్యాలలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీలో శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అవేవీ ఆ పార్టీకి కలిసిరాలేదు. ఓటమితో తీవ్ర పరాభవం ఎదురైంది.

ఏవీ ఓటమిని ఆపలేకపోయాయి


వైకాపా 26 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎంపీలు, పదుల సంఖ్యలో సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ బాధ్యులు నియోజకవర్గంలో దిగి ప్రచారం చేశారు. నియోజకవర్గాన్ని బ్లాకులుగా విభజించి వార్డు, గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకుని మరి ప్రచారం చేసినా ఫలితం లేకుండా పోయింది. కులాలు, మతాల వారీగా నాయకులు, ప్రజాప్రతినిధులను ఎంపిక చేసి వారి సామాజిక వర్గం ఉన్న ప్రాంతాల్లో ప్రచారానికి పంపారు. ఇవేమీ వైకాపాను విజయం వైపు నడిపించలేకపోయాయి. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న మైనార్టీలను ఆకట్టుకోవడానికి వచ్చే ఏడాది నంద్యాలకు చెందిన మైనార్టీ వ్యక్తికే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని స్వయంగా పార్టీ అధినేత ప్రకటించినా ఆ వర్గం నుంచి మద్దతు లభించలేదు. అధికారంలోకి రాగానే ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పినా జగన్‌ను నమ్మలేదన్నారు. పార్టీ కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు పదేపదే విలేకరుల సమావేశాలతో తెదేపా అధ్యక్షుడు, భూమా కుటుంబంపై పెద్ద ఎత్తున విమర్శలు చేసినా ఓటర్లు పట్టించుకోలేదని వివరించారు. ఉప ఎన్నికల సమయంలో వ్యూహాత్మకంగా కేశవరెడ్డి బాధితుల అంశం తెర పైకి తీసుకొచ్చినా పోలింగ్ నాటికి ఆ అంశం మరుగున పడిపోయిందని చెప్పారు. పట్టణంలో రహదారుల విస్తరణలో బాధితులకు అండగా ఉంటామని, నష్టపరిహారం కట్టిస్తామని పదేపదే రోడ్‌షోలు, సమావేశాల్లో జగన్, వైకాపా నాయకులు చెప్పినా ఓటర్లలోకి ఈ అంశం అంతగా చొచ్చుకుపోలేదని ఎన్నికల ఫలితం చెప్పకనే చెప్పింది. పార్టీ క్యాడర్ అంతా విమర్శలకే సమయం కేటాయించి ప్రచారం తూతూమంత్రంగా నిర్వహించిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది.

జగన్ పర్యటనతో నష్టం

పార్టీకి చెందిన వివిధ శ్రేణుల నాయకులు వంద మందికి పైగా పట్టణంలోని మూడు లాడ్జిల్లో మకాం వేశారు. ఇదే సమయంలో మరికొంతమంది శివారు ప్రాంతాలు, కాలనీల్లో 25 రోజులుగా మకాం వేసి ఉద్ధృతంగా ప్రచారం చేసినా ఫలితం లేకుండా పోయిందనే భావన పార్టీలో వినిపిస్తోంది. రోజుకు పార్టీ నాయకుల కోసం రూ.5 లక్షల వరకు ఖర్చు చేసినా పెద్దగా ఒనగూరింది ఏమీలేదని పార్టీ నాయకుడు ఒకరూ 'న్యూస్‌టుడే'తో ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా చేసినంత పటిష్టమైన ప్రణాళిక తాము చేయలేకపోయామని.. బలహీనంగా ఉన్న ప్రాంతాలను మొదట గుర్తించకుండా కేవలం జగన్ పర్యటనతోనే పరిస్థితి మారుతుందనే భావనలో ఉండి నష్టపోయామని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారు. పార్టీ అభ్యర్థితో సహా అందరూ జగన్ పైనే నమ్మకం పెట్టుకుని రంగంలోకి దిగడం కూడా ఓటమికి మరో కారణంగా పార్టీ శ్రేణులు విశ్లేషిస్తున్నాయి.

ప్రత్యర్థి పార్టీ మూడు నెలల ముందే అప్రమత్తం

తెదేపా మంత్రులు, నాయకులు మూడు నెలలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తుండగా తాము నెల రోజుల క్రితమే రంగంలోకి దిగడం, ఈలోపు పలువురు నాయకులు, కార్యకర్తలు జారిపోవడం కూడా ఓటమికి కారణంగా భావిస్తున్నాయి. పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గంలో పర్యటనలో ఉన్న తమ పార్టీలో పెద్ద చేరికలు లేకపోవడంతో మొదట్లోనే అనుమానం వచ్చిందని, సైలెంట్ పెద్ద ఎత్తున పోలింగ్ జరగడంతో కనీసం స్వల్ప మెజార్టీతో బయటపడతామని అనుకున్నా ఏదీ ఫలించలేదని ఆ పార్టీ ఒక్కరు లెక్కింపు కేంద్రం బయట వ్యాఖ్యానించడం పరిస్థితిని చెప్పకనే చెబుతుంది. మూడు నెలలుగా పార్టీ నుంచి క్రమంగా కొన్ని సామాజిక వర్గాలు దూరం అవుతున్నా నష్ట నివారణ చర్యలు తీసుకోవడంలో జరిగిన అలక్ష్యం కూడా కొంప ముంచిందనే భావన వ్యక్తం అవుతోంది.



కౌంటింగ్ కేంద్రం నుంచి లెక్కింపు మధ్యలోనే వెనుదిరిగిన శిల్పా

పరిచయం లేని వ్యక్తులతో ప్రచారం

నియోజకవర్గం పరిచయం లేని వ్యక్తులను పెద్ద ఎత్తున తీసుకుని వచ్చి ఇంటింటి ప్రచారం నిర్వహించడం పార్టీకి కలిసిరాలేదు. నంద్యాల పట్టణం కన్నా నంద్యాల, గోస్పాడు మండలంలోని వివిధ గ్రామాల ఓట్లపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నా ఓటర్లు నీళ్లు చిలకరించారు. ఒక్క నంద్యాల మండలం నుంచే ఎక్కువ మెజార్టీ తెదేపాకు రావడం వైకాపాకు మింగుడు పడని అంశంగా మారింది. గోస్పాడు మండలంపై కూడా భారీ అంచనాలు వేసుకున్న వైకాపాకు ఆ మండలంలోనూ తెదేపాకు మెజార్టీ రావడం 'షాక్' నిచ్చింది. ఇక నంద్యాల పట్టణంలో మెజార్టీ రాకున్నా ప్రత్యర్థి పార్టీని స్వల్ప మెజార్టీకే కట్టడి చేయాలనుకున్న ప్రణాళిక తెదేపా గాలుల ముందు పని చేయలేదు.

శ్రీశైలం

కూరగాయల ధరలు (సోమవారం, కిలో రూ.లలో):

ఆత్మకూరు పట్టణం: టమోటా 50, పచ్చిమిర్చి 30, వంకాయ 30, బెండకాయ 30, ఉల్లి గడ్డ 35, క్యారెట్ 50, బీట్‌రూట్ 30, చౌళికాయ 30, కాలిఫ్లవర్ 50, బీన్స్ 60, బీరకాయ 30, కాకరకాయ 40, నిమ్మకాయలు వంద 200, అల్లం 40, చిక్కుడు 40, ముల్లంగి 30, దొండకాయ 40, బంగాళదుంప 30.

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 50, జొన్నలు 25, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100

తెరపై ఈనాడు

లక్ష్మిరంగ: వివేకం, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** ఫిదా

మాంసం ధరలు (కిలో రూ.లలో)

కోడిమాంసం 160, తోలుతీసిన కోడి మాంసం 180, పొట్టేలు మాంసం 440, చేపలు 120, కోడిగుడ్లు వంద రూ. 400

పురపాలక అధికారుల ఫోన్ నంబర్లు

కమిషనరు:	99080 45558
శానిటరీ ఇన్‌స్పెక్టరు:	99084 95554
పట్టణ ప్రణాళిక:	99083 85558
మెప్మా:	94928 31840
పన్నులు:	89785 91398
శానిటరీ మేస్త్రీ:	99081 55592
నీటి సరఫరా:	99082 25552

డీఎస్పీ సహకారం ప్రశంసనీయం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీకి మౌలిక సౌకర్యాలు సమకూర్చడంలో డీఎస్పీ మహబూబ్‌భాషా సహకారం ప్రశంసనీయమని ప్రిన్సిపల్ హరిబాబు తెలిపారు. సోమవారం ఆయన కళాశాలలో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు అవసరమైన సామగ్రిని దాతల ద్వారా సమకూర్చారని చెప్పారు. డీఎస్పీ మాట్లాడుతూ కళాశాలకు శుద్ధజల సౌకర్యం, ప్రహరీ ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. ఆర్టీసి బస్సు స్టేజి ఇచ్చేలా సంబంధిత మేనేజరుతో మాట్లాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎల్లారెడ్డి, సోమిశెట్టి మల్లికార్జున, సోమిశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన 13 మంది ఉపాధ్యాయులను సోమవారం సన్మానించారు. 2010-11 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు వెంకటేష్, అనిల్, రవి, సూర్యప్రకాశ్, జేమ్స్ ఆధ్వర్యంలో వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి, విందు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు తమ విద్యాభివృద్ధికి చేసిన సేవలను విద్యార్థులు కొనియాడారు. పూర్వవిద్యార్థులు చేపట్టిన సత్కార కార్యక్రమంతో ఉపాధ్యాయులు సంతోష పడ్డారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

పిల్లలను ఆడుకోనిద్దాం

★ నేడు జాతీయ క్రీడా దినోత్సవం


ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం. ఎప్పుడూ ఆటలంటూ తిరగడం వల్ల పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి ఉండదనేది తల్లిదండ్రుల అభిప్రాయం. క్రీడల్లో చురుగ్గా రాణించే విద్యార్థి చదువులోను రాణిస్తాడన్నది ప్రస్తుతం మేధావులు, పెద్దల మాట. అయితే సరైన మార్గ నిర్దేశనం చేయగలిగితే విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తారు. విద్యార్థి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదులో రాణించగలడని, ఇందుకు శారీరక శ్రమ అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. విద్యార్థి దశలో శారీరక శ్రమ కోసం ప్రత్యేకంగా చేయాల్సిందేమి లేదు, నచ్చిన ఆటపాటలతో పాటు కాసింత వ్యాయామం చేస్తే చాలు. వ్యాయామ విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం క్రీడలను ఓ పాఠ్యాంశంగాను ప్రవేశ పెట్టింది. ఆగస్టు 29వ తేదీ క్రీడా దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

-న్యూస్‌టుడే, ఆత్మకూరు గ్రామీణ

ఆత్మకూరు ప్రాంతంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి పాఠశాలలతో పాటు గ్రామానికీ మంచి పేరు తెస్తున్నారు. అందుబాటులో ఉన్న కొద్దిపాటి సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ నిరంతర సాధనతో క్రీడల్లో తమ ప్రతిభను చూపుతున్నారు. ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్, క్రికెట్ వంటి క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ ఖ్యాతిని సంపాదించుకున్నారు.

★ వాలీబాల్ విభాగంలో పలువురు క్రీడాకారులు ఆత్మకూరు నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వ్యాయామ ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు. 2004 లో వాలీబాల్ చాంపియన్ ట్రోఫీ పోటీల నుంచి విజయ పరంపర మొదలైంది. అప్పటి పాఠశాల విద్యార్థులు వరుసగా మూడేళ్లు జిల్లా ఛాంపియన్‌లుగా నిలిచారు. దాదాపు 50 మందికి పైగా క్రీడాకారులు రాష్ట్రస్థాయి, 10 మంది జాతీయ స్థాయిలోను రాణించారు. ప్రస్తుతం యూనివర్శిటీ జట్లలో ఈ క్రీడకారులు పాల్గొంటూ ప్రతిభ చూపుతున్నారు. ★ ఖోఖో క్రీడలకు ఆత్మకూరు పుట్టినిల్లు. 100 మందికి పైగా విద్యార్థులు ఖోఖో క్రీడల్లో రాణిస్తూ పాఠశాలలు, కళాశాలలతో పాటు పైకా క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారు. ఖోఖోలో ప్రతిభ చూపుతూ ఏటా కొందరు విద్యార్థులు రాష్ట్ర జాతీయ జట్టులో స్థానం పొందుతున్నారు. ★ హ్యాండ్‌బాల్ విభాగంలో 60 మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి జాతీయ క్రీడా పురస్కారాలు సొంతం చేసుకున్నారు.

స్నేహితులతో కలసి ఆడుతూ

-అబ్దుల్‌రసూల్, ఇంటర్ ప్రథమ ఏడాది



స్నేహితులతో కలసి సరదాగా ఖోఖో ఆడేవాడిని. వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణలో ఆటలో మెలకువలు నేర్చుకున్నాను. 2016-17లో చత్తీస్‌ఘడ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాను. ఈ ఏడాది ఇంకా క్రీడా పోటీలు మొదలు కాలేదు. ఇదే ఏడాది ప్రకాశంలో జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పైకా పోటీల్లోను ప్రతిభ చూపాను. ఆటల వల్ల శారీరక శ్రమతో పాటు చురుగ్గా నిర్ణయం తీసుకునే నేర్పు అలవడుతుంది. ప్రతి ఒక్కరూ రోజూ కొద్ది సేపైనా ఏదో ఒక ఆట ఆడాలి.

క్రికెట్‌లో రాణించా

- బి.అరుణ్‌సింగ్, 9వ తరగతి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల



క్రికెట్ ఆట అంటే ఎంతో ఇష్టపడతా. అండర్ - 14 విభాగం పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీల్లో జాతీయ జట్టులో ఆడాను. నేను పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. క్రికెట్ బ్యాటింగ్‌పై మక్కువతో సాధన చేశాను. జాతీయ జట్టులో లెఫ్ట్‌హ్యాండ్ ఓపెనర్‌గా ఆడి ప్రతిభ చూపాను. మా జట్టు క్వార్టర్‌ఫైనల్ వరకు వెళ్లింది. 2016-17లో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోను పాల్గొన్నాను.

దాతల సహకారం అవసరం

-ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల



ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడాభివృద్ధికి దాతల సహకారం అవసరం. గ్రామీణ ప్రాంతాల క్రీడకారుల్లో క్రీడా నైపుణ్యాలు మెండుగా ఉన్నాయి. ఎక్కువగా గ్రామీణ విద్యార్థులే ఆటల్లో ప్రతిభ చూపుతున్నారు. వారికి సాధనతో మెలకువలు నేర్పుతున్నాం. క్రీడా దుస్తులు, ఇతర అవసరాలు తీర్చేందుకు ఈ ప్రాంత దాతలు సహకరిస్తున్నారు. క్రీడా కారులకు ప్రోత్సాహంతో పాటు క్రీడా సామాగ్రిని అందిస్తున్నారు. క్రీడాకారులు పాఠశాల, కళాశాలలతో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నారు.

వసతి గృహంలో ఉంటూ సాధన

-సునీల్ చంద్ర, ఇంటర్ ద్వితీయ ఏడాది, ప్రభుత్వ జూనియర్ కళాశాల



మాది కొట్టాల చెరువు చెంచు గూడెం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా విభాగంలో ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుతున్నాను. గత ఏడాది జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొన్నాను. గోకవరం వసతి గృహంలో మల్లికార్జునసార్ ఆధ్వర్యంలో అర్చరీలో సాధన చేశాను. తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ జట్టుకు ఎంపికయ్యాను. రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోను ప్రతిభ చూపాను. కొత్తపల్లి మండలం గోకవరంలో ఆరవ తరగతి చదువుతూ మల్లికార్జున సార్ ఆధ్వర్యంలో ఆర్చరీలో సాధన చేశాను. చెంచు కుటుంబం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో పాల్గొనటం ఆనందంగా ఉంది. క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం.

చదువు, ఆటలు అవసరం

- శివలక్ష్మిరెడ్డి, పీడీ ప్రభుత్వ జూనియర్ కళాశాల



చాలామంది తల్లిదండ్రులు పిల్లలు ఆటలాడితే చదవరనే భ్రమలో ఉన్నారు. ఇది మంచి కాదు. పిల్లలు ఈ వయస్సులో చదువుతో పాటు ఆటపాటల్లో పాల్గొనాలి. ప్రతి ఒక్కరికీ ఎంతో కొంత శారీరక శ్రమ అవసరం. విద్యార్థులకు ఇది ఆటల వల్ల వస్తుంది. ఆటల వల్ల శారీరక మానసిక వికాసంతో పాటు దేహదారుఢ్యం పెరుగుతుంది. ఆటల్లో రాణించే విద్యార్థులు చదువులోను రాణిస్తారు. పాఠశాల దశలో అయితే ఆటలతో పాటు చదువులో రాణించేలా సరైన సూచనలు ఇవ్వాలి. కళాశాల విద్యార్థులు చదువు బాధ్యతను గుర్తించి క్రీడలతో పాటు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి. కళాశాలలు, పాఠశాలల్లో క్రీడల అభివృద్ధికి అందరూ సహకరించాలి.

గణనాథులకు పూజలు


మల్లమ్మతోట వద్ద అన్నదానం చేస్తున్న ఉత్సవ నిర్వహాకులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలో పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆయా వీధుల్లో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం పాతాళగంగలో నిమజ్జనం చేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు. రెండో పట్టణ ఎస్.ఐ. ఓబులేసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీశైలం ఆలయం: శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం స్థానిక గణేశ్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. గణేశ్ మండపాల వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మంగళ, బుధవారాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నాయి.

మండపాల వద్ద పోటీలు

తిమ్మాపురం (మహానంది): మండలంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద క్రీడాపోటీలు, నృత్యపోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి తిమ్మాపురం వాల్మీకిపేటలోని వినాయక మండపం వద్ద తాడుతో టగ్గఫర్, ఖోఖో, పిడ్డిపిస్, ఉట్టికొట్టడం, కళ్లకు గంతలు కట్టడం తదితర ఆటలు జరిగాయి. బాలబాలికలు సినీ సంగీతాలకు అనుగుణంగా నృత్యాలు చేసి అలరించారు. పలువురు భక్తులు పూజావేడుకల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో నైవేద్య నివేదనలు సమర్పించుకున్నారు.

తెలుగు భాష మహోన్నతమైనది

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దేశ భాషలందు తెలుగుభాష మహోన్నతమైందని ఉపాధ్యాయినులు ప్రమీల, నాగమణిలు అన్నారు. తెలుగు భాషా దినోత్సవం, వినాయక చవితి వేడుకల్లో భాగంగా చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పష్టమైన పద ఉచ్ఛారణ తెలుగు భాష గొప్పతనమన్నారు. అందుకే శ్రీ కృష్ణదేవరాయలు దేశబాషలందు తెలుగులెస్స అన్నారన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని, అందరూ పాటించాలని కోరారు.


నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు

శ్రీశైలం

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

అత్యధిక ధర పలికిన లడ్డు

చౌట్కూరు (మిడుతూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చౌట్కూరు గ్రామంలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలు ఉగ్రూత లూగించాయి. సోమవారం సాయంత్రం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో భక్తులు పోటీ పడ్డారు. మధుసూదన్ రెడ్డి అనే భక్తుడు వేలంలో లడ్డూను రూ.1,16,000 వేలకు దక్కించుకున్నాడు. అనంతరం భక్తులు వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రశాంతంగా నిమజ్జనం చేశారు.

నంద్యాల ఉప ఎన్నికలో ధర్మమే గెలిచింది

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్ జగన్, రోజాలు చెప్పినట్లు ధర్మమే గెలిచిందని ఏపీ హజ్‌కమిటీ ఛైర్మన్ అహమ్మద్ హుస్సేన్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే తెదేపాను గెలిపించాయన్నారు. లెక్కింపునకు ముందు విజయం తమదేనంటూ శిల్పా తెలిపారని, ఇప్పుడు సానుభూతి, డబ్బు పంచి గెలిచారనటం పద్ధతి కాదన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ ఎన్ని దుర్భాషలాడినా.. ఆయన విజ్ఞతకే వదిలేయడం చంద్రబాబు సంస్కారమన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి విజయ వేడుకలను జెడ్పీటీసీ సభ్యుడు రాముడు, నాయకులు కృష్ణగౌడ్, వరాల మాలిక్, జెడ్.శ్రీనివాసరెడ్డి, లాలూ, ఇస్కాల రమేష్, జక్కా మురళి, నాగార్జునరెడ్డి, కిష్టయ్య, కార్యకర్తలు గౌడ్ కూడలిలో నిర్వహించారు. బాణసంచా కాల్చి విజయ సంకేతంతో నినాదాలు చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం పట్ల ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందించామన్నారు. ఆయన మిఠాయి తినిపించి ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు.


సున్నిపెంట: ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు

తెదేపాకే ప్రజల పట్టం

బండి ఆత్మకూరు: తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు ఓటు ద్వారా ఆదరిస్తున్నారని ఆ పార్టీ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్‌ఖాన్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక బస్టాండ్‌లో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. రానుయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో తెదేపా ప్రజాదరణ పొందుతుందన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, నందయ్య, నజీర్, కొత్తూరయ్య, జమాల్‌బాష, ఖలీల్, రామసుబ్బయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహానంది: నంద్యాలలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీని సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు. మహానంది మండలాధ్యక్షురాలు చింతం నాగమణి క్రాంతికుమార్, ఉపాధ్యక్షురాలు భూమా శ్రీవాణి సుబ్బరామయ్య దంపతులు, మహానంది దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ పాణ్యం ప్రసాదరావు, తెదేపా నాయకులు బండి రమణయ్య, జి.కొండారెడ్డి, బత్తుల చిన్నకోటేశ్వరయ్య, సీహెచ్ రాముడు, పి.శ్రీనివాసులు, గుద్దేటి వరలక్ష్మీ నాగరాజు పి.సులోచన దంపతులు హర్షం వెలిబుచ్చారు.

వెలుగోడు: స్థానిక తెదేపా కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి ఆనందం వ్యకక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధిని చూసిఓటు వేశారన్నారు.

సున్నిపెంట సర్కిల్: నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై శ్రీశైలం మండల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ప్రధాన పురవీధుల్లో కార్యకర్తలతో ప్రదర్శన నిర్వహించారు. వెస్టర్న్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు.


బండి ఆత్మకూరులో తెదేపా మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్‌ఖాన్‌కు మిఠాయి తినిపిస్తున్న కార్యకర్త



ఆత్మకూరులో మాట్లాడుతున్న ఏపీ హజ్‌కమిటీ ఛైర్మన్ అహమ్మద్‌హుస్సేన్


విజయానందం తెలుపుతున్న తెదేపా నాయకులు


బండి ఆత్మకూరులోని ఓ కాలనీలో నిలిచిన నీరు

లోతట్టు ప్రాంతాలు జలమయం

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: బండి ఆత్మకూరు మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమౌతున్నాయి. స్థానిక కైకొట్టాల, ఎరుకల కాలనీ ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు ప్రవేశించింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

వారి త్యాగమే.. నేటి ఫలితం

వెలుగోడు, న్యూస్‌టుడే: ఆనాడు వారు ప్రాణ త్యాగం చేసిన ఫలితమే నేటివరకు విద్యుత్ చార్జీలు పెంచకపోవడానికి కారణమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు రాందాసు అన్నారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రెండు వేల సంవత్సరంలో మృతిచెందిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. నిరుపేదలకు, గిరిజనులకు ఇంటిస్థలాలు పంపిణీ చేయలేదన్నారు. కార్యక్రమంలో బాషా, నాసీర్, శివరాముడు, నబిరసూల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మధురం.. సుమధురం.. మాతృభాష మకరందం

- నేడు తెలుగుభాషా దినోత్సవం

తెలుగుకు జీవం పోద్దాం

-టీఎం దాస్, కవి, ఉపప్రధానాచార్యులు



గిడుగు రామ్మూర్తి పంతులు పుట్టినరోజు ఆగస్టు 29. దీన్ని తెలుగుభాషా దినోత్సవంగా పాటిస్తున్నాం. తెలుగు భాషాభివృద్ధికి కొన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రయత్నాలు చేస్తున్నాయి. మనవంతు సహకరించి తెలుగుకు జీవం పోద్దాం. ప్రపంచీకరణ వల్ల పిల్లలను ఆంగ్లమాధ్యమంలో చదవించడానికి అధికశాతం తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం కేవలం 27 శాతం మంది పిల్లలు మాత్రమే తెలుగుమాధ్యమంలో చదువుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి.

భాషాపరమైన ధ్యాస పెరగాలి

-ఎన్.సుధాకరరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు, మహానంది



మాతృభాష పట్ల మమకారం ఉండాలి. భాషాపరమైన ధ్యాస పెరగాలి. మాతృభాష ఉనికి కాపాడుతుంది. ప్రతి మాతృభాషకూ సంస్కృతి, సంప్రదాయాలు ఉంటాయి. వాటిని కాపాడుకున్నప్పుడు మాతృభాషను కాపాడుకోగలుగుతాం. పరభాషలపై వ్యామోహం పెరిగి తెలుగువారిలో ఆత్మన్యూనతా భావం వచ్చేస్తోంది. ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదు. ఈ వ్యామోహంలో పడి తెలుగును పూర్తిగా విస్మరించి ఆ భాష కనుమరుగైపోవడానికి కారకులుగా మిగులరాదన్నది నా అభిప్రాయం. తెలుగులో మాట్లాడదాం.. అలాంటివారిని ప్రోత్సహిద్దాం.

మనజాతి కీర్తిని జగమంతా చాటుతున్నారు

-అరవిందమ్మ, ఇన్‌ఛార్జి ఉపవిద్యాశాఖాధికారిణి, నంద్యాల



మనజాతి కీర్తిని ప్రస్తుతం జగమంతా చాటుతున్నారు. మనకు జన్మనిచ్చిన తల్లితో సమానంగా మాతృభాషను పరిరక్షించాలి. బహుభాషా ప్రావీణ్యులైనప్పటికీ తెలుగుభాషను మరువరాదు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇదే విషయాన్ని నిత్యం తరగతి గదుల్లో సందర్భానుసారం చెబుతుండాలని సూచిస్తున్నాను. వాడుకభాష కోసం జీవితాన్నే అంకితం చేసిన తొలి తెలుగుభాషా శాస్త్రవేత్త గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు. ఆయన జయంతిని ప్రభుత్వం తెలుగుభాషా దినోత్సవంగా జరుపుతున్నందుకు ప్రతి తెలుగువాడు గర్వంతో ఉప్పొంగిపోతున్నారు.


పబ్లిక్ పరీక్షలో తెలుగులో పదికి పది మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహం అందజేస్తున్న ఉపవిద్యాశాఖాధికారిణి అరవిందమ్మ (దాచినచిత్రం)

తెలుగు మాధ్యమంలో పదికి పదిమార్కులు

పక్క చిత్రంలో కనిపిస్తున్న విద్యార్థిని జి.నవిత. ఈమె స్వగ్రామం మహానంది మండలం అబ్బీపురం గ్రామం. తల్లిదండ్రులు నాగయ్య సుబ్బలక్ష్మమ్మలు. ఈ విద్యార్థిని 2016-17లో పది పబ్లిక్ పరీక్షలు రాశారు. తెలుగులో పదికి పది మార్కులు తెచ్చుకొన్నారు. సామాన్యంగా తెలుగులో 100కు వంద మార్కులు రావడం సాధ్యపడదు. కానీ ఈ విద్యార్థిని తెచ్చుకోవడంతో ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా తిమ్మాపురం గ్రామ ప్రముఖులు, ఇదే పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయునులు జయలక్ష్మమ్మ, శ్రీదేవిలు సత్కరించి నగదు పురస్కారం అందజేశారు.

గిడుగు రామ్మూర్తి పుణ్యమే..

-జయలక్ష్మమ్మ, తెలుగు ఉపాధ్యాయురాలు



ఇవాళ మనం మాట్లాడుకుంటున్న, వింటున్న తెలుగు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు పుణ్యమే. గ్రాంధిక భాషగా ఉన్న భాషను తెలుగుభాషను జనం భాషగా మార్చారు. ఇది విస్తృతం కావడానికి, సంపూర్ణంగా వికసించడానికి అలుపులేని పోరాటం చేసిన యోధుడు. ఆయనను అగ్గిపిడుగు అని పిలిచేవారు. గ్రాంధికంలో యోధానయోధులను ఢీకొని వారి భాషలో వారిచేతనే లోటుపాట్లను ఔననిపించి జనభాషనే వ్యావహారిక భాషనే రాజభాషగా చేసిన మహనీయుడు.

అమృతభాండం మన అమ్మభాష. ఎవరు పలికినా నిలువెల్లా పులకించిపోతుంది. అమ్మ గర్భం నుంచి జన్మను పొందిన పసివయసు నాటి నుంచి ఉకార శబ్దాలతో మొదలైన భాష అమృతం కన్న తియ్యనైనది అమ్మభాష... అమ్మ, ఆవు అనే మాటల్లో ఉండే ఆప్యాయత మమ్మీ, డాడీల్లో మరుగున పడిపోయిన రోజులివి. ఆంగ్లభాషా వ్యామోహంలో చిక్కుకున్న అమ్మభాష చిన్నబోతున్న కాలమిది. గ్రాంథికభాషా ప్రవాహంలో చిక్కుకున్న తెలుగుభాషను వ్యావహారిక భాషా రాజ్యంగా మార్చిన గిడుగు రామ్మూర్తి పంతులు వంటి ఉద్దండులు ఉదయిస్తే గానీ మళ్లీ 'తెలుగు వెలుగు' సాధ్యపడదని ఎందరో మేధావులు పేర్కొంటున్నారు. మంగళవారం 'తెలుగుభాషా దినోత్సవం' సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, మహానంది

మనో వికాసానికి ప్రధానసాధనం

- ఎల్.ఎన్.నీలకంఠమాచారి, కవి,



మనిషి ఏది సాధించాలన్నా మాతృభాష ద్వారానే సాధ్యమవుతుంది. మనోవికాసానికి ప్రధాన సాధనం మాతృభాష. తల్లి తర్వాత తల్లిలాంటిది. మాతృభాషను అభ్యసించని వాడికి మనో వికాసం పరవర్ధమానం కాదు. తెలుగు సాహిత్యపు సంబంధంతో నాకు మరింత కీర్తి వచ్చింది. మనమంతా తెలుగుతో ఎలుగెత్తి చాటుదాం.



ఈ చిత్రంలో కనిపిస్తున్న విద్యార్థి పేరు బోసుబాబు. తిమ్మాపురం గ్రామం. ఇతను కూడా తెలుగులో 10కి 10 మార్కులు సాధించారు. ఇతన్ని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని, నంద్యాల డివిజన్ ఇన్‌ఛార్జి ఉప విద్యాశాఖాధికారిణి అరవిందమ్మ సత్కరించి నగదు ప్రోత్సాహం అందజేశారు.

పతకధారులకు పురస్కారాలు

క్రీడా పండగకు సర్వం సిద్ధమైంది. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారులకు పురస్కారాలు అందచేసి సన్మానించడం ఆనవాయితీగా వస్తోంది. 2016-17లో ఆయా క్రీడల్లో రాణించి దరఖాస్తు చేసుకున్న పలువురికి మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో పురస్కారాలను అందించనున్నారు. అనంతరం జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి జ్ఞాపికలు ప్రదానం చేయనున్నారు.

న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

■ నేడు జాతీయ క్రీడా దినోత్సవం

షేక్ జాఫ్రిన్, లాన్‌టెన్నిస్



కర్నూలు నగరానికి చెందిన షేక్ జఫ్రీన్ ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది. తండ్రి జాకీర్ న్యాయవాది. ఈ బాలిక అండర్-16, 17 విభాగాల్లో గడిచిన నాలుగు సంవత్సరాల్లో బంగారు పతకాలు సాధించింది. ఇటీవల జరిగిన డెఫ్ అండ్ డమ్ ఒలింపిక్స్ లాన్‌టెన్నిస్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించి పురస్కారానికి ఎంపికైంది.

లక్ష్మీదేవి, అథ్లెటిక్స్



కర్నూలు నగరానికి చెందిన లక్ష్మీదేవి పోలీస్ శాఖలో బాంబ్ స్క్వాడ్ విభాగంలో పనిచేస్తున్నారు. ఈమె మార్చి 24 నుంచి 27 వరకు జరిగిన 38వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహించి రజతం సొంతం చేసుకున్నారు. ఇప్పటి వరకు రెండుసార్లు అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంయన్‌షిప్ లాంగ్‌జంప్ పోటీల్లో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించారు.

లావణ్య, వాలీబాల్



నంద్యాల నియోజకవర్గంలోని యాళ్లూరు గ్రామానికి చెందిన లావణ్య ప్రస్తుతం విశాఖ పట్టణంలోని సాయ్ వసతిగృహంలో ఉంటూ డిగ్రీ చదువుతోంది. తల్లిదండ్రులు సుధారాణి, శ్రీనివాసరావు. బాలిక జూన్ 20 నుంచి 26 వరకు చైనాలో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకు ఈ క్రీడాకారిణి 12 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని 10 పతకాలు సాధించారు.

సానియా, వాలీబాల్




కృష్ణగిరి మండలం కంబాలపాడు గ్రామానికి చెందిన సానియా ప్రస్తుతం గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు శంకర్‌నాయక్, జ్యోతిబాయి. వృత్తి వ్యవసాయం. ఈ చిన్నారి చెన్నైలో ఈ ఏడాది జరిగిన అండర్-14 జాతీయస్థాయి ఖేలో ఇండియా వాలీబాల్ పోటీల్లో పాల్గొని రజతం సాధించింది. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో మూడు పతకాలు సొంతం చేసుకున్నారు.

షేక్ అర్షద్, బ్యాడ్మింటన్



నంద్యాలకు చెందిన షేక్ అర్షద్ ప్రసుత్తం పదో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు మాబూనీ, మహబూబ్‌ఖాన్. వీరు వ్యాయామ ఉపాధ్యాయులు. ఈ క్రీడాకారుడు ఫిబ్రవరి 11 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో జరిగిన అండర్-14 ఖేలో ఇండియా బ్యాడ్మింటన్ పోటీల్లో రతజం సాధించారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు పతకాలు సాధించారు.

వ్యాస్, హాకీ



పాములపాడు గ్రామానికి చెందిన వ్యాస్ ప్రస్తుతం అదే గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు నాగన్న, శిరోమణెమ్మ. వీరి వృత్తి వ్యవసాయం. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు గాంధీనగర్‌లో జరిగిన అండర్-17 ఖేలో ఇండియా జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొని కాంస్యం సాధించారు. ఇతనికి ఇదే తొలి పతకం కావడం విశేషం.

నాగార్జున, ఫెన్సింగ్



గోస్పాడు గ్రామానికి చెందిన నాగార్జున ప్రస్తుతం టీటీసీ చేస్తున్నారు. తల్లింద్రులు రామసుబ్బమ్మ, దస్తగిరి. వీరి వృత్తి వ్యవసాయ కూలీ. ఫిబ్రవరి 4 నుంచి 6 వరకు చత్తీస్‌ఘడ్‌లో జరిగిన 9వ జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని మూడో స్థానం సాధించారు. నేరుగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికై తొలి పతకం అందుకున్నారు.

షేక్ అర్షద్, ఫెన్సింగ్



నంద్యాలకు చెందిన షేక్ అర్షద్ ప్రస్తుతం ప్రైవేటుగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు నసీమ్, ఇస్మాయిల్. వృత్తి కూలీ. చత్తీస్‌ఘడ్‌లో ఫిబ్రవరి 4 నుంచి 6 వరకు జరిగిన 9వ జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని మూడో స్థానం సాధించి తొలి పతకం అందుకున్నారు.

మధు, సెపక్‌తక్రా



ఆలూరు గ్రామానికి చెందిన మధు ప్రస్తుతం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు సరస్వతి, బసవరాజు. వీరిది ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఉంది. కర్ణాటకలోని దావణగెరెలో జరిగిన 20వ జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొని రజతం సాధించారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని నాలుగు పతకాలు సాధించారు.

అమృత వర్షిణి, ఫెన్సింగ్



పాణ్యం చెందిన అమృతి వర్షిణి ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు సుభాషిణి, అంకిరెడ్డి. వీరి వృత్తి వ్యాపారం. ఈమె జనవరి 7 నుంచి 11 వరకు నల్గొండలో జరిగిన 62వ స్కూల్‌గేమ్స్ జాతీయస్థాయి అండర్-14 ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని కాంస్యం సొంతం చేసుకున్నారు.

హరీష్ కుమార్, వాలీబాల్



కర్నూలు నగరానికి చెందిన హరీష్ కుమార్ ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు అరుణ, తిప్పన్నలు. వీరి వృత్తి వ్యవసాయం. ఇతను జనవరి 24 నుంచి 29 వరకు పాండిచేరిలో జరిగిన 39వ సబ్‌జూనియర్ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మూడు పతకాలు సాధించారు.

అన్నీ తానై.. అన్న తోడుగా చెల్లెమ్మ

ఆళ్లగడ్డ (ఆళ్లగడ్డ), న్యూస్‌టుడే: అభ్యర్థి ఎంపిక.. ప్రచారం.. వ్యూహరచన.. అడుగడుగునా అన్నకు అన్నీతానై నంద్యాల ఉప ఎన్నిక విజయంలో కీలక భూమిక పోషించారు మంత్రి భూమా అఖిలప్రియ. జిల్లాలోనే కాదు రాష్ట్రస్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించారు. అభ్యర్థిగా అన్న భూమా బ్రహ్మానందరెడ్డిని ఎంపిక చేయడంలో ఆమె కుటుంబంలో ఏకాభిప్రాయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఒకానొక దశలో పోటీ విషయంలో కుటుంబంలో మనస్పర్థలు వచ్చాయనే మాటలు విన్పించాయి. వాటన్నింటినీ తప్పని నిరూపిస్తూ భూమా బ్రహ్మం అభ్యర్థిత్వాన్ని ఎన్నికలకు చాలా రోజుల ముందే ఖరారు చేయించారు. దీంతోపాటు అప్పటి నుంచే విజయానికి పావులు కదుపుతూ వచ్చారు. ప్రచారంలో ముందుండి నడిపించారు. ఓ దశలో ఆళ్లగడ్డ వ్యవహారాలకు పూర్తిగా దూరమై నంద్యాల రాజకీయాలపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించారు. ముఖ్యంగా నంద్యాల, గోస్పాడు మండలాలపై దృష్టి పెట్టారు. ఆయా గ్రామాల నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. వారికి తాను అండగా ఉంటాననే భరోసా కల్పించారు. మరోవైపు పార్టీలో చేరికలను ప్రోత్సహించారు. ఇతర పార్టీల నాయకులు వచ్చినా ఒకరిద్దరిని మినహాయించి మిగతా వారందరినీ సాదరంగా ఆహ్వానించారు. అందరితో కలిసి సమన్వయంతో పనిచేసి ముందుకు వెళ్లారు. ఆళ్లగడ్డ నాయకుల సహకారం తీసుకుంటూనే, నంద్యాల నాయకులకు తలలో నాలుకలా వ్యవహరించారు. గంగుల ప్రతాపరెడ్డి చేరిక, వస్త్ర ధారణపై రోజా వ్యాఖ్యలకు ఆమె స్పందించడంలో చూపిన రాజకీయ పరిణితి రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమయ్యింది.

మౌనిక దూకుడు: జనరల్ ఏజెంట్‌గా ఆమె సోదరి మౌనికారెడ్డి చూపిన చొరవ, దూకుడు పార్టీ శ్రేణులకు విస్మయపర్చింది. పోలింగ్ సరళిని ఓట్ల లెక్కింపు సందర్భంగా అన్ని వార్తా ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టికి ఆకర్షించారు. భూమా సోదరీమణుల రాజకీయ చాతుర్యం, వ్యవహార్లశైలి భూమా దంపతులను మరిపించేలా ఉందని కొందరు నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం.



అన్నతో చెల్లి భూమా అఖిల(దాచిన చిత్రం)

నేడు సీపీఎస్ రద్దుకు నిరసన దీక్ష

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన సీపీఎస్ రద్దు నిరసన దీక్షను ఉపాధ్యాయులు, ఉద్యోగులు విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హెచ్. తిమ్మన్న, జీవీఎస్ ప్రసాదరెడ్డి ప్రకటనలో కోరారు. మంగళవారం 10 గంటలకు ప్రారంభమయ్యే నిరసన దీక్షకు ఎంఎల్సీ కత్తి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. సీపీఎస్ రద్దుకు సెప్టెంబరు 1న వేలాదిమందితో నిర్వహించే మిలీనియం మార్చ్‌కు ఫ్యాప్టో సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఛైర్మన్ పి. బాబురెడ్డి, సెక్రటరి జనరల్ జి. హృదయరాజు తెలిపారు. యూటీఎఫ్, ఏపీటీఎఫ్-1938, ఎస్టీయూ, ఏపీటీఎఫ్-257, డీటీఎఫ్, హెచ్ఎంఏ, ఆర్‌యుపీపీ, ఎస్ఏఏఎస్, ఏపీపీఈటీఏ అండ్ ఎస్ఈ(పీఈ), బీటీఏ, ఏపీపీటీఏ, ఎస్సీ, ఎస్టీ, యుఎస్ సంపూర్ణ మద్దతు నిస్తున్నాయని తెలిపారు.



పడవ ఎక్కుతున్న ప్రయాణికులు

మొదలైన పుట్టి ప్రయాణం

■ నత్తనడకన నాగలదిన్నె వంతెన

■ ఏళ్లుగా ప్రయాణికులకు తప్పని ఇబ్బంది

నందవరం, న్యూస్‌టుడే: రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానిస్తూ నందవరం మండలం నాగలదిన్నె వద్ద తుంగభద్ర నదిపై నిర్మిస్తున్న వంతెన పూర్తవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2009లో వచ్చిన భారీ వరదలకు ఇది కూలిపోయిన సంగతి తెలిసిందే. 2011లో ఇక్కడ వారధి నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రారంభించి ఆరేళ్లు కావస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో నదిదాటేందుకు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర నదిలో ప్రవాహం మొదలైంది. దీంతో ప్రయాణికులు పుట్టి(పడవ)లో అవతలి ఒడ్డుకు వెళ్తున్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతానికి తెలంగాణలోని పులికల్, ఐజ, శాంతినగర్, గద్వాలలో సంబంధ బాంధవ్యాలు ఎక్కువ. దీంతో ఇక్కడ నది దాటే ప్రయాణికుల సంఖ్య రోజూ వందల్లో ఉంటుంది. వంతెన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.



నిర్మాణంలో ఉన్న నాగలదిన్నె వంతెన

ఊపందుకున్న వరినాట్లు



పొలాల్లో నిలిచిన వర్షం నీరు

వెంగళరెడ్డిపేట (బండి ఆత్మకూరు), న్యూస్‌టుడే: గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరినాట్లు ఊపందుకున్నాయి. వర్షాలకు పొలాల్లో నీరు చేరడంతో ఇదే అదునని భావించిన రైతులు ట్రాక్టర్ల ద్వారా దుక్కిదున్ని వరినార కొనుగోలు చేసి తీసుకొచ్చి నాట్లు వేయడంలో నిమగ్నమయ్యారు. జలాశయాల్లో నీరు లేదని తెలిసినా.. భగవంతుడిపైనే భారం వేసి వరినాట్లు వేసుకుంటున్నారు.

విత్తన విపత్తు

★ కూరగాయల సాగుకు కరవైన ప్రోత్సాహం

★ జిల్లాలో ఏటా రైతులపై రూ.17 కోట్ల విత్తన భారం

★ రాయితీ విత్తనాల పంపిణీలో ఆటంకాలెన్నో



ఉల్లినారు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: కూరగాయల సాగుకు ప్రతిబంధకాలు తప్పడం లేదు. విపణిలో వీటి ధరలు భగ్గుమంటూ వినియోగదారులకు ధరాఘాతం తప్పడం లేదు. ఇదే సమయంలో అన్నదాతకు గిట్టుబాటు ధరలు లభించని పరిస్థితి. పెట్టుబడి భారం పెరగడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం మూడేళ్లుగా రాయితీ విత్తనాలు అందకపోవడంతో రైతులు క్రమేణ సాగుకు దూరమవుతున్నారు. ప్రధానంగా ఉల్లి, టమోట సాగు చేసే రైతులు పెట్టుబడులు సైతం రాక ఆర్థికంగా చితికిపోతున్నారు. కూరగాయల సాగును ప్రోత్సహిస్తామంటున్న అధికారుల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అప్పోసప్పో చేసి సాగుకు మొగ్గుచూపుతున్న రైతులకు చివరకు అప్పులే మిగులుతున్న దుస్థితి నెలకొంటోంది.

★ జిల్లాలో 1.05 లక్షల హెక్టార్లలో వివిధ కూరగాయలు సాగు చేస్తున్నారు. వీటిలో జిల్లాలో అన్ని రకాల కూరగాయలు పండించేందుకు అవకాశం ఉంది. పత్తికొండ, దేవనకొండ, డోన్, ప్యాపిలి, ఓర్వకల్, నందికొట్కూరు, కోడుమూరు మండలాల్లో టమోటా అధికంగా సాగు చేస్తారు. బేతంచెర్ల, ఎమ్మిగనూరు, బెళగల్, వెల్దుర్తి, డోన్ మండలాల్లో ఉల్లితోపాటు ఇతర కూరగాయలు సాగు చేస్తారు. మూడేళ్ల క్రితం 20 వేల హెక్టార్లలో ఉన్న టమోటా సాగు 8,500 హెక్టార్లకు పడిపోయింది. నాలుగైదు ఏళ్లతో పోలిస్తే జిల్లాలో ఏడాదికేడాది కూరగాయల సాగు తగ్గుతోంది. గతంలో ఉద్యాన శాఖ అధికారులే రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను రాయితీపై అందజేసేవారు. మూడేళ్లుగా ఈ విధానానికి స్వస్తిచెప్పారు. రైతులు తమకు కావాల్సిన విత్తనాలను మార్కెట్‌లో కొనుగోలు చేసి సంబంధిత బిల్లు, ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం ఉద్యానశాఖ అధికారులకు అందజేస్తే.. సంబంధిత అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించిన 3-4 నెలల తరువాత రైతుఖాతాలో రాయితీ సొమ్ము జమవుతుంది. ఇందుకోసం రైతులు అధికారులు చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇంత కష్టం పడినా రైతుకు హెక్టారుకు రూ.3వేలకు మించి రాయితీ అందదు. ఇన్ని ఇబ్బందులు పడటం ఎందుకని, రైతులు రాయితీ జోలికి వెళ్లడం లేదు.

ఎకరాకు అవసరమయ్యే విత్తనం.. రాయితీ వివరాలు రూ.లలో

కూరగాయ	పరిమాణం	విలువ	రాయితీ	భారం
బెండ	2కేజీలు	4000	1200	2800
కాకర	500గ్రా.	2400	1200	1200
కాలీఫ్లవర్	100 గ్రా.	2500	1200	1300
బీర	500గ్రా.	2500	1200	1300
చిక్కుడు	10కిలోలు	2600	1200	1400



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానఅధికారి విజయలక్ష్మి

ఉల్లి, మిర్చికి వర్తించని రాయితీ

ఉల్లి, మిర్చి విత్తనాలకు రాయితీ లేకపోవడంతో రైతులే సొంతంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. మిర్చి సాగుకు ఎకరాకు 80 గ్రాముల విత్తనాలు అవసరం కాగా రూ.2,500 భారం రైతులు భరించాల్సి ఉంటుంది. జిల్లాలో 30 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేస్తుండగా విత్తనాల కోసం రైతులు రు.9 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది.

రైతులకు ఎంత విత్తనం అవసరమంటే..!

జిల్లాల 60 వేల హెక్టార్లలో కూరగాయలు సాగు చేస్తుండగా సాగుకు ఏటా కనీసం 2 లక్షల కిలోల విత్తనం అవసరం. వీటి విలువ రూ.17 కోట్లు.. కూరగాయల ఉత్పత్తి 3 లక్షల మెట్రిక్ టన్నుల వరకు వస్తుందని అంచనా.. వీటి విలువ రూ.88 కోట్లు. విత్తనాల కోసమే కాదు.. ఇతర నిర్వహణ ఖర్చులు, రసాయనిక ఎరువులు, మందుల పిచికారీ, వ్యవసాయ కూలీలు, తదితర ఖర్చులు రైతులకు తడిసిమోపెడవుతున్నాయి. ఉద్యానశాఖ అధికారులు ఏటా 800 హెక్టార్లలో సాగు చేసేందుకు మాత్రమే రాయితీ ఇస్తున్నారు. అంటే ఏటా రూ.24 లక్షల విలువచేసే విత్తనాలు ఇస్తున్నారు. 2015-16లో 600 హెక్టార్లకు, 2016-17లో 800 హెక్టార్లకు రాయితీ విత్తనాలు అందచేశామని ఉద్యానశాఖ ఏడీ రఘునాథరెడ్డి తెలిపారు.



రైతులు పండించిన కూరగాయలు పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు

అవగాహన కల్పించడంలో విఫలం

ప్రభుత్వం రాయలసీమను 'హార్టికల్చర్ హబ్'గా మారుస్తామని ప్రకస్తుండగా ఉద్యానశాఖ పనితీరు మాత్రం నిరాశనకంగా ఉంటోంది. అధికారులు రాయితీ విత్తనాలు, పథకాలపై పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి. రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ రైతుబజారుగా గుర్తింపు పొందిన సి.క్యాంపు రైతుబజారులో ఏనాడూ ఉద్యాన అధికారులు రైతులతో సమావేశమైన దాఖలాలు లేవు. అటు క్షేత్రస్థాయికి వెళ్లక.. ఇటు రైతుబజారులో రైతులకు అందుబాటులో ఉండని దుస్థితి నెలకొంది.

గతంలో తీసుకొన్నా.. - లక్ష్మీదేవి, రైతు, ఎంబాయి



ఏటా కూరగాయలు పండిస్తున్నాం. గతంలో రాయితీపై ఇచ్చే విత్తనాలు సద్వినియోగం చేసుకొనేవాళ్లం. రాయితీ సకాలంలో అందకపోవడంతో ఆసక్తి చూపడం లేదు. బయట విపణిలో విత్తన ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఇదే సమయంలో పెట్టుబడులు బాగా పెరిగాయి. అన్నింటినీ అధిగమించినా చివరకు సరైన ధరలు దక్కడంలేదు.

సొంతంగా కొనుగోలు -మద్దులేటి, శకునాల



కూరగాయల సాగునే నమ్ముకొని జీవిస్తున్నాం. సొంతంగానే విత్తనాలు కొనుగోలు చేస్తున్నాం. రాయితీ విత్తనాల గురించి మాకు తెలియదు. రైతుబజార్లలోనూ రాయితీ గురించి చెప్పడం లేదు. కనీసం అవగాహన సదస్సులు నిర్వహించడం లేదు. సొంతంగా విత్తనాలు కొనుగోలు చేసి వేస్తున్నాం.. పండితే అమ్ముకుంటున్నాం. లేకపోతే నష్టపోతున్నాం.

ప్రభుత్వ ఆదేశాల మేరకు




-ఎ.రఘునాథరెడ్డి, సహాయసంచాలకులు, ఉద్యానశాఖ

తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకొన్న వారికి రాయితీపై ఇస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 800 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేసిన కూరగాయలకు విత్తనాలు ఇస్తున్నాం. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరిస్తున్నాం.. కూరగాయల సాగు మరింత పెరిగేలా, గిట్టుబాటు ధరలు లభించేలా కృషిచేస్తాం.

ఈ.పోస్ విక్రయాలకే ఎరువుల రాయితీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: వచ్చేనెల నుంచి ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈ.పోస్) ద్వారానే ఎరువుల విక్రయాలు జరపాలని, లేకపోతే ఆయా కంపెనీలకు రాయితీలను నిలిపివేస్తామని, ఎరువుల డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఉత్తర్వులు జేడీఏ కార్యాలయానికి వచ్చాయి. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభం నుంచి ఈ.పోస్ ద్వారా ఎరువుల విక్రయాలు జరపాలని, ఎరువుల డీలర్లు రైతులు వేలి ముద్రలు వేసి ఎరువులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అయితే వాటిని మూడు మాసాలుగా క్షేత్రస్థాయిలో ఖాతరు చేయలేదు. జిల్లాలో 819 ఈ.పోస్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మొదట లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆతర్వాత 688 యంత్రాలకు తగ్గారు. ప్రస్తుతం 618 యంత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుతానికి 401 యంత్రాల్లో ఎరువుల నిల్వలను నిక్షిప్తం చేశారు. 300 యంత్రాలు పనిచేస్తున్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. కమిషనర్ ఆదేశాలు ఏమేరకు అమలవుతాయో వేచిచూడాలి.

వర్షానికి కూలిన మట్టిమిద్దె



తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రాత్రి వర్షానికి ఓ మట్టిమిద్దె కూలిపోయింది. ఆ ఇంట ఓ వృద్ధ మహిళ ఉంటున్నారు. అయితే ఆ సమయంలో ఆమె పక్క ఇంటిలో ఉండటంతో ప్రమాదం తప్పింది. అధికారులు పరిశీలించి సాయం చేయాలని ఆ వృద్ధురాలు కోరుతున్నారు.

తిమ్మాపురంలో కూలిపోయిన మట్టిమిద్దె

12 ఏళ్ల బాలుడు ఆత్మహత్య

కడుపునొప్పి తాళలేక ఉరేసుకొన్న చిన్నారి



రోదిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు



మృతుడు ఉరుకుందు (దాచిన చిత్రం)

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: 12 ఏళ్ల బాలుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం స్థానికుల్లో విషాదాన్ని నింపింది. విద్యార్థి తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు పత్తికొండలోని నాయీబ్రాహ్మణ కాలనీకి చెందిన నాగేష్, నాగమ్మ దంపతుల ఏకైక కుమారుడు ఉరుకుందు (12) సోమవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకున్నాడు. తండ్రి ఉదయమే హేర్‌సెలూన్‌కు వెళ్లిపోగా, తల్లి కూలీ పనులకు వెళ్లింది. మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న తల్లి తలుపులు మూసి ఉండగా టీవీలో పాటలు వస్తున్న విషయాన్ని గమనించారు. పలుమార్లు పిలిచినా లోపలి నుంచి ఎలాంటి స్పందన రాకపోవటంతో అనుమానం వచ్చిన తల్లి ఇరుగు పొరుగు వారిని పిలిచి తలుపులు బద్దలు కొట్టి లోపలకి వెళ్లి చూడగా కుమారుడు ఫ్యానుకు వేలాడుతూ విగతజీవిగా కనిపించారు. దీంతో తల్లి కుప్పకూలిపోయింది. సమాచారం తెలుసుకున్న చుట్టుపక్కలవారు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఎస్ఐ మధుసూదన్ రావు తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి జరిగిన ఘటనపై విచారణ చేశారు. ఉరుకుందుకు కొన్ని నెలలుగా ఆరోగ్యం సరిగా లేదని, ఇటీవలే కడుపునొప్పికి శస్త్ర చికిత్స చేయించినట్లు సమాచారం. మరో మారు వ్యాధి తిరగబెట్టడంతో నొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు ఇలా మృత్యువు పాలు కావటంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. విద్యార్థి స్థానిక సెయింట్ జోషఫ్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుల మందుతాగి వృద్ధుడి ఆత్మహత్య

మంత్రాలయం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో పురుగుమందుతాగి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాల మేరకు... నెల్లూరు పట్టణానికి చెందిన ఉదయ్‌కుమార్‌రెడ్డి(62) ఈనెల 18న ఒంటరిగా మంత్రాలయానికి చేరుకొని గది అద్దెకు తీసుకున్నారు. రోజు ఆయన గదికి వచ్చివెళ్లడం అక్కడున్న వ్యక్తులు గమనించారు. అయితే సోమవారం ఎంతకీ బయటకు రాకపోవడంతో అక్కడ పనిచేసే సిబ్బందికి అనుమానం వచ్చి తలుపు తట్టి చూశారు. స్పందన లేకపోవడం... గది నుంచి పురుగు మందు వాసన వస్తుండడంతో పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఎమ్మిగనూరుకు తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.



మృతుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి (62)


భూమా బ్రహ్మానందరెడ్డికి పూలమాల వేసి అభినందిస్తున్న ఉయ్యాలవాడ తెదేపా నాయకులు


భూమా నాగిరెడ్డి తనయుడు జగత్‌విఖ్యాత్‌రెడ్డి విజయోత్సాహం


ల్యాప్‌టాప్‌లో ఫలితాలు చూస్తున్న బ్రహ్మానందరెడ్డి సతీమణి ప్రతిభారెడ్డి


టీవీలో ఫలితాలు చూస్తున్న కేఈ ప్రభాకర్, ఎన్ఎండీ ఫరూక్


పాణ్యంలో జడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ


ఈల వేస్తున్న కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్య

బ్రహ్మరథం

■ తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం




అన్నయ్యతో కరచాలనం చేస్తున్న చెల్లెలు అఖిలప్రియ



రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజులుగా ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు సోమవారం వెల్లడయ్యాయి. నామినేషన్ వేసింది మొదలు ప్రచార ఘట్టం పూర్తయ్యే వరకు నంద్యాల నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు, అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వివిధ జిల్లాల నుంచి భారీగా తరలి వచ్చి ప్రచారం నిర్వహించారు. అధికార తెదేపా నుంచి భూమా బ్రహ్మానందరెడ్డి పోటీ చేయగా, వైకాపా నుంచి శిల్పా మోహన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఉప పోరులో 27,466 ఓట్ల మెజార్టీతో తెదేపా అభ్యర్థిని విజయం వరించింది. దాంతో జిల్లా వ్యాప్తంగా తెదేపా శ్రేణులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల బృందం


మంత్రాలయంలో తెదేపా నాయకుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో...




ఫలితాలను టీవీలో చూస్తున్న కార్యకర్తలు


మిఠాయిలు పంచుకుంటున్న తెదేపా జిల్లా నాయకులు


గదిలో పెట్టిన ఈవీఎం పెట్టెలు


గూడూరులో సంబరాలు చేసుకుంటున్న తెదేపా నాయకులు


ఆదోని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో సంబరాలు


చాయ్ తాగుతూ సెల్‌ఫోన్‌లో ఫలితాలు చూస్తున్న అభిమానులు


సంబరాలు చేసుకుంటున్న మహిళలు


ఓట్ల లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది


మహానందిలో 101 కొబ్బరికాయలు కొడుతున్న తెదేపా నాయకులు


తెదేపా గుర్తు సైకిల్‌తో వచ్చిన ఓ అభిమాని


లెక్కింపు కేంద్రానికి వస్తున్న భూమా నాగమౌనిక


ఓట్ల లెక్కింపు వద్ద వైకాపా, తెదేపా అభ్యర్థులు



పోస్టల్ బ్యాలెట్ విప్పుతున్న అధికారులు


కర్నూలు తెదేపా కార్యాలయం ఎదుట బాణసంచా కాలుస్తున్న తెదేపా నేతలు

'మీ కోసం'లో చెంచులకు మల్లన్న భోజనం

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: స్థానిక ఐటీడీఏలో సోమవారం జరిగే 'మీ కోసం' కార్యక్రమానికి వస్తున్న చెంచులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఇది ఈ సోమవారం నుంచి ప్రారంభమైంది. శ్రీశైలం దేవస్థానం ఇందుకు సహకరిస్తోందని పీవో జె.వి.మురళి తెలిపారు. ఇక్కడ జరిగే మీ కోసంలో పాల్గొనడానికి మూడు జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో వస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని భోజన సదుపాయం నిర్ణయం తీసుకొన్నామని ఆయన చెప్పారు. ముందుగా విజ్ఞప్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించేలా ఆయా శాఖల సిబ్బందికి ఆదేశించారు. ప్రతి వారం పరిష్కరించిన వాటి వివరాలు తెలియజేస్తుండాలన్నారు. మీ కోసం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 31వ తేదీన విజయవాడలో ఐటీడీఏ పీవోల రాష్ట్రస్థాయి సమావేశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇక్కడ బ్లడ్‌బ్యాంక్ స్థాపన అవసరాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ బ్రాంచి కార్యదర్శి బాలసుబ్రమణ్యం దృష్టికి తీసుకువెళ్లామని, అక్టోబరు రెండోతేదీ లోగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఇందుకు సుమారు రూ.20 లక్షల వ్యయం అవుతుందని, రూ.3 లక్షలు ఐటీడీఏ తరపున మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. రెడ్‌క్రాస్ నుంచి ఒక గైనకాలజిస్టు వారంలో రెండురోజులు పనిచేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటక కార్పొరేషన్ రూ.50 కోట్లతో శ్రీశైలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టనుందని, ఈ పనులను స్థానిక వీటీడీఏలకు ఇవ్వాలని, ఆయా పనుల్లో నైపుణ్యం కలిగిన చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈవో భరత్‌గుప్తాను కోరుతామన్నారు. కమ్యూనిటీ నాయకుల వినతి మేరకు ఆర్అండ్‌బి, అటవీశాఖ, ఆర్టీసీ తదితర శాఖల్లో ఖాళీగా వున్న ఒప్పంద, అవుట్ సోర్సింగ్ పోస్టులలో చెంచులకు అవకాశం కల్పించాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు.



మాట్లాడుతున్న ప్రాజెక్టు అధికారి జె.వి.మురళి

ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందించాలి

హొళగుంద, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదోని అర్బన్ ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు నీలమ్మ అన్నారు. హొళగుంద మండల పరిధిలోని హొళగుంద, బాపురం, పచ్చారపల్లి తదితర అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 26 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఇందులో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ, కార్యకర్త, ఆయా నిర్వహించే విధులు తదితరాలను పరిగణలోకి తీసుకొని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి గ్రేడ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రికార్డును క్షుణ్ణంగా తనిఖీ చేసి అందుకు తగ్గట్టుగానే గ్రేడ్లు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం తనిఖీ చేసిన కేంద్రాల పనితీరు బాగుందని, మండలంలోని మిగిలిన కేంద్రాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. కేంద్రానికి వచ్చిన గర్భిణులు, బాలింతలకు కేంద్రం అందించే సదుపాయాల గురించి అవగాహన కల్పించారు.



దస్త్రాలను పరిశీలిస్తున్న పర్యవేక్షకురాలు నీలమ్మ

భవిత కేంద్రాల పిల్లలపై అప్రమత్తంగా ఉండాలి



అవుకు: దస్త్రాలను పరిశీలిస్తున్న రామచంద్రారెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే : భవిత కేంద్రాల్లో ఉండే పిల్లల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి సీహెచ్ రామచంద్రారెడ్డి సూచించారు. స్థానిక భవిత కేంద్రం, మండల విద్యాధికారి కార్యాలయాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యాధికారి కార్యాలయంలో పలు దస్త్రాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

అవుకు న్యూస్‌టుడే : సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి రామచంద్రారెడ్డి మండలంలోని అవుకు, కునుకుంట్ల పాఠశాలలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయాల్లోని దస్త్రాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల సమయపాలన, మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు తదితర విషయాలపై ఆరా తీశారు. కునుకుంట్ల పాఠశాల ప్రాంగణంలో పెంచిన మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట మండల విద్యాధికారి శ్రీధర్‌రావు. మానిటరింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్ ఉన్నారు.

ఉత్తర్వు 63 అమలుచేయాలి

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉత్తర్వు 63 ప్రకారం గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘానికి 6 నుంచి 25 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు డిమాండు చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాకు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఏటా గొర్రెలు, మేకలకు నాలుగుసార్లు డివార్మింగ్ మందులు సరఫరా చేయాలని, టీకాలు ఉచితంగా వేయాలని కోరారు. మల్లేసు, రాముడు, గోవింద, ఎల్లారాజు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

☛ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

☛ ఆర్డీవో ఓబులేసు

ఆదోని గ్రామీణ, న్యూస్‌టుడే : ఆదోనిలో మంగళవారం జరిగే గణేశ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీవో ఓబులేసు అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. నిమజ్జన కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. భక్తులు సైతం సహకారం అందించాలని కోరారు. చిన్నహరివాణం సమీపంలో ఎల్లెల్సీ కాల్వలో నిమజ్జనం చేసేందుకు మూడు క్రేన్లు ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతంలో పక్కాగా భక్తుల కోసం బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో విద్యుత్తు సరఫరా, బల్బులు వెలిగేలా మున్సిపాలిటీ, విద్యుత్తు శాఖ అధికారులకు అప్పగించామన్నారు. వినాయకుడి విగ్రహాలు ఊరేగింపు సమయంలో విద్యుత్తు తీగలు, చెట్లు అడ్డురాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగినపుడు, ప్రథమ చికిత్స కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబులెన్సు, 2 అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైన కాల్వలో పడి ప్రమాదంలో చిక్కుకుంటే వెంటనే రక్షించడానికి 8 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కొత్త బ్రిడ్జి మీదుగా రాయనగర్ దగ్గర వంతెన దెబ్బతిన్నట్లు ఆర్అండ్‌బీ డీఈ రిపోర్టు ఇచ్చారని, కాగ ప్రత్యమ్నయ రహదారి చూపలేదన్నారు. ప్రస్తుతం అదే రహదారిలో నిమజ్జనం విగ్రహాలు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆర్అండ్‌బి డీఈపై ఫిర్యాదు చేస్తున్నామని ఆర్డీవో వెల్లడించారు. భక్తులకోసం ప్రత్యేకంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరా చేస్తారన్నారు. ఉత్సవాలను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా నల్గురు తహసీల్దార్లకు విధులు అప్పగించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా ప్రణాళిక తయారు చేశామన్నారు. మద్యం విక్రయాలు అదుపు చేయడానికి ఎక్సైజ్ శాఖ చూసుకుంటుందన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో ఓబులేసు



బీజీ మాదన్న(దాచిన చిత్రం)

కమ్యూనిస్టు నేత మృతికి సంతాపం

ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న(77) సోమవారం సాయంత్రం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఎమ్మిగనూరు మండలం కె.తిమ్మాపురం మాదన్న స్వగ్రామం. సీపీఐ పార్టీలో 60 సంవత్సరాలపాటు వివిధ పదవులు అలంకరించి ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించారు. కె.తిమ్మాపురం పంచాయతీకి మూడు సార్లు సర్పంచిగా, ఒకసారి ఎంపీటీసీ సభ్యుడిగా సేవలు అందించారు. బీజీ మాదన్న మృతితో కమ్యూనిస్టులు శోకసంద్రంలో మునిగిపోయాయి. ఎమ్మిగనూరులోనే గాక, జిల్లాలో కమ్యూనిస్టులకు పెద్ద దిక్కుగా ఉంటూ ఎన్నో ప్రజాసమస్యలపై పోరాటాలు చేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: తెర్నేకల్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు బి.చక్రపాణి కుటుంబాన్ని ఆదుకోవాలని ఫ్యాప్టో, జాక్టో నాయకులు హెచ్.తిమ్మన్న, డి.రామశేషయ్య, నారాయణరెడ్డి తదితరులు కోరారు. సోమవారం డీఆర్వో గంగాధర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నంద్యాల ఉప ఎన్నికల విధులు వేయవద్దని, తాను మధుమేహ వ్యాధితో బాధపడుతున్నానని ప్రాధేయపడినా పట్టించుకోలేదని, తాఖీదులు జారీచేసి బలవంతంగా విధులకు పంపడంతో ఇన్సులిన్ అందక చక్రపాణి మృత్యువాత పడ్డారని వివరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నష్టపరిహారం రూ.10 లక్షలు, పూర్తికాలపు పింఛను మంజూరు చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



డీఆర్వోకు వినతిపత్రం ఉపాధ్యాయ సంఘాలు

నిరుద్యోగ భృతి చెల్లించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: గిరిజన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.గోవింద మాట్లాడుతూ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తండాల్లో ఇప్పటికీ సమస్యలు తాండవిస్తున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థినులపై దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప, సీపీఐ నగర కార్యదర్శి రసూల్, మనోహర్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

మహిళ మృతి

కర్నూలు నేరవార్తలు, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలోని పాత బస్టీ బేకార్‌కట్ట వీధి చెందిన ప్రత్యూష (22) మృతిచెందారు. ఈమె భర్త పేరు రమేష్. ఓ కుమారు సంతానం. వీరికి 2013లో వివాహం జరిగింది. తన భర్త సోదరుడు దస్తగిరి, తోడికోడలు ఉషారాణి దూషించడంతో మనస్తాపం చెందిన ఈమె ఈనెల 24న ఇంట్లో కిరోసిన్ పోసుకొని నిప్పటించుకుని తీవ్రంగా గాయపడ్డారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతిచెందారు. చికిత్స పొందే సమయంలో మృతురాలు పోలీసులకు వాగ్మూలం ఇచ్చారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు

ఎన్.బి.చౌడయ్య మృతి... పాఠశాలల బంద్

పత్తికొండ పట్టణం, కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: 2010లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న స్థానిక మండల పరిషత్తు మన్రోపేట బాలికల పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఎన్.బి.చౌడయ్య సోమవారం ఉదయం పత్తికొండలోని తన స్వగృహంలో తనువు చాలించారు. ఆయన మృతి సమాచారం తెలియగానే పలువురు ఉపాధ్యాయులు ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడుగా పనిచేసిన ఆయన సేవలు సంఘానికి ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, ఆయన మృతి సంఘానికి తీరని లోటు అని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షుడు కుంపటి నారాయణ, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహన్‌రెడ్డి, రాఘవేంద్ర తదితరులు తమ సంతాపం వ్యక్తం చేశారు. రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షణ్ముఖమూర్తులు చరవాణిలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢసంతాపం తెలిపారు.



ఎన్.బి.చౌడయ్య

మిగిలిన 10 శాతం లక్ష్యాన్ని అధిగమించండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్) టీకా పంపిణీలో 90 శాతం నమోదు చేసి రాష్ట్రంలో రెండోస్థానంలో నిలిచామని, క్షేత్రస్థాయిలో మిగిలిన పదిశాతం మందికి వేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ డా.నరసింహులు ఆదేశించారు. సీహెచ్ఓలు, ఎంపీహెచ్ఈఓలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఇతరి క్షేత్రస్థాయి సిబ్బందితో టీకా పంపిణీపై సోమవారం జిల్లా కేంద్రంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ జ్వరాలు వ్యాపిస్తున్నాయని, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ పథకాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమములో డీఐఓ వెంకటరమణ, జిల్లా మలేరియాధికారి డేవిడ్ రాజు, ఇన్‌ఛార్జ్ డెమో ఎర్రం రెడ్డి, ఎస్ఓ ఉమామహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డా.నరసింహులు

జిల్లాలో కొనసాగిన వర్షాలు

★ వారంలో ఇద్దరి మృతి.. కూలిన 17 ఇళ్లు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఐదారు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం మంత్రాలయం మండలంలో అత్యధికంగా 42.4 మి.మీ వర్షం కురవగా పగిడ్యాల 29, సి.బెళగల్ 22.8, గూడూరు 22.4, కోసిగి 20.4, శ్రీశైలం 19.6, కర్నూలు 19.4, నందవరం 18.6, కల్లూరు 18.4, కొత్తపల్లి 17.2, నందికొట్కూరు 11.2, పాములపాడు, జూపాడు బంగ్లా 8.4, మొత్తం 28 మండలాల్లో 324.8 మి.మీ వర్షం కురిసింది. జిల్లా సగటున 6 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా ఇప్పటికే సాగైన పత్తి, వేరుసెనగ, కంది, మొక్కజొన్న, వరి పంటలు కళకళలాడుతున్నాయి. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు మట్టిమిద్దెలు కూలిపోతున్నాయి. కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని కోడుమూరులో బోయ గుండప్ప(82) ఆదివారం మృతిచెందారు. డివిజన్‌లో వివిధ మండలాల్లో మొత్తం 15 మట్టి మిద్దెలు కూలాయి. 48 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఆదోని రెవెన్యూ డివిజన్‌లో రెండు ఇళ్లు పూర్తిగా కుప్పకూలగా 15 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. నంద్యాల రెవెన్యూ డివిజన్ బండి ఆత్మకూరు మండలం నాగలూటికి చెందిన వెంకటమ్మ(89) ఆదివారం మృతిచెందారు. ఆ రెవెన్యూ డివిజన్‌లో ఎన్ని ఇళ్లు దెబ్బతిన్నదీ వివరాలు జిల్లా కేంద్రానికి రావాల్సి ఉంది.



పూజలందుకుంటున్న ఈరన్న స్వామి

ఈరన్న స్వామికి ప్రత్యేక పూజలు

ఉరుకుంద(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుందలో ఈరన్న స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి విశేషరోజు సోమవారాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామివారి మూలవిరాట్‌ను పూలు, వెండి ఆభరణాలతో ముస్తాబు చేశారు. సుప్రభాతం, వేదపారాయణం, ఆకుపూజ, నైవేద్యాలు, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. అనుమతి పొందిన భక్తులు ఉదయం అనివేటి మండపంలో ప్రత్యేక పంచామృతాభిషేకాలు, సాయంత్రం పల్లకోత్సవం, రాత్రి మహామంగహారతి నిర్వహించారు.

'గుండ్రేవుల'పై ఆశలు

★ డీపీఆర్ పంపాలని ఈఎన్‌సీ ఆదేశం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల నేపథ్యంలో జిల్లా అంతటా తెదేపా శ్రేణులు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్న సమయంలోనే రాజధాని అమరావతి నుంచి మరో 'తీపికబురు' వచ్చింది. దీంతో జలవనరుల శాఖ అధికారులు, రైతుల నుంచి ఆనందం వ్యక్తమైంది. 'గుండ్రేవుల జలాశయం' నిర్మాణానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదిక (డీపీఆర్)ను తిరిగి పంపాలని సోమవారం సాయంత్రం ఈఎన్‌సీ గిరిధరరెడ్డి కర్నూలు జలమండలి అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో ఇందుకు సంబంధించి నివేదిక పంపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గుండ్రేవుల జలాశయ నిర్మాణానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటోందని అభిప్రాయం వ్యక్తమైంది. సమగ్ర సర్వే పూర్తిచేసి ప్రభుత్వానికి డీపీఆర్ పంపి ఇప్పటికే ఏడాది దాటగా నిర్మాణం విషయంలో జిల్లావాసులు నిరాశకు గురవుతున్న సమయంలో ప్రభుత్వ ఆదేశాలతో కొంత ఆశవచ్చినట్లయ్యింది. ఈ జలాశయంతో కేసీ ఆయకట్టుకు ఎటువంటి ఢోకా ఉండదని, ప్రధానంగా మంత్రి అఖిలప్రియ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్లగడ్డతోపాటు నంద్యాల నియోజకవర్గాల్లో లక్షల ఎకరాల్లో ఆయకట్టుకు సాగునీరు అందుతుందని చెబుతున్నారు. గుండ్రేవుల సాధించేందుకు మంత్రి అఖిలప్రియ కృషిచేయాలని రైతులు, నిపుణులు కోరుతున్నారు.

శ్రీమఠంలో హుండీ లెక్కింపు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి మఠంలో ఆగస్టు నెలకు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కింపు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మఠంలో ఉండే హుండీల కానుకలను భక్తులు, శ్రీమఠం సిబ్బంది లెక్కించారు. మొదటి రోజు రూ.70 లక్షల వరకు లెక్కింపు పూర్తిచేసినట్లు శ్రీమఠం తాత్కాలిక మేనేజర్ శ్రీపతి తెలిపారు. వారం రోజుల పాటు లెక్కింపు కొనసాగుతుందన్నారు.





ఆలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండి రథోత్సవం



సహస్రదీపార్చన శోభతో స్వామివార్ల మండపం

మల్లన్నకు వెండి రథోత్సవం



దివ్యమంగళ స్వరూపంలో ఉత్సవమూర్తులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివార్ల ఉత్సవమూర్తులకు వైభవంగా వెండి రథోత్సవం జరిగింది. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. స్వామివార్లకు మంగళహారతులు ఇచ్చి పుష్పపత్రాలను సమర్పించారు. సహస్ర దీపాలంకరణ సేవలో భాగంగా దీపార్చనలతో స్వామివార్లకు పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వైభవంగా వెండి రథోత్సవం జరిగింది.

Junior Inter
STUDY PLAN
Physics

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- ✪ Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- ✪ For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- ✪ Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- ✪ Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- ✪ For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ $Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}$ $J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant
$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- ▪ Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^0 (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.


★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).
2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).
3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

Send your feedback to
pratibhadesk@eenadu.net

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేది: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**



అక్క బాటలో నడిచేద్దామా!

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
– భర్తృహరి



సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం.. కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

– బి. రామారావు, నిజామాబాద్

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5.Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐


– కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

ఎవరు భిన్నం?



a

b

c

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: **ఒకే ఒకటి:** 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం :** a

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?
– షేక్ బికారి, హైదరాబాద్

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

– ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్



నియంత్రికలను పరిశీలిస్తున్న ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పుల్లారెడ్డి, ఇతర అధికారులు

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాం

కర్నూలు జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: నియంత్రికల ఏర్పాటులో నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు అనుసరిస్తున్నారని.. 16 కేవీఏ నియంత్రికలో రాగి తీగ వాడరని, 25కేవీఏ నియంత్రికల్లో అల్యూమినియం తీగలనే వాడుతున్నారని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పుల్లారెడ్డి అన్నారు. 25 కేవీఏ, 16 కేవీఏ నియంత్రికల్లో సరైన తీగలు వాడటం లేదన్న ఆరోపణలు నిజం కాదని కమిటీ నిర్ధారించిందన్నారు. భవిష్యత్తులో నియంత్రికలను పంపిణీ చేస్తున్న కంపెనీల సీల్‌తోపాటు ఎస్పీడీసీఎల్ కంపెనీ సీల్‌ను వేస్తామని, నాణ్యత నియంత్రణ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్తు శాఖలో హైవోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (హెచ్‌వీడీఎస్) ద్వారా ఏర్పాటు చేస్తున్న 16 కేవీ, 25 కేవీ విద్యుత్తు నియంత్రికల్లో నాణ్యత లేదని, ప్రమాణాలు పాటించడం లేదని వచ్చిన పత్రిక కథనాలపై స్పందించిన ఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర ఒక ఉన్నత స్థాయి కమిటీని వేశారన్నారు. పుల్లారెడ్డితోపాటు కర్నూలు జోన్ సీఈ పీరయ్య, కర్నూలు సర్కిల్ ఎస్ఈ భార్గవరాముడు, డిస్కం ప్రాజెక్ట్స్ జీఎమ్ శ్రీనివాసులు, కర్నూలు కన్‌స్ట్రక్షన్, ట్రాన్స్‌ఫార్మర్స్ డీఈఈలు ఉమాపతి, ప్రదీప్‌కుమార్, క్వాలిటీ కంట్రోల్ డీఈఈ రవికుమార్, కర్నూలు డివిజన్ డీఈఈ శ్రీనివాసులుతో కూడిన కమిటీ సోమవారం విద్యుత్తు భవన్‌లోని స్టోర్‌లో షిర్డీసాయి కంపెనీకి చెందిన 16, 25 కేవీఏ నియంత్రికలను, సీల్‌వెల్ కంపెనీకి చెందిన 16 కేవీఏ నియంత్రికలను పరిశీలించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్'డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్రె అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రె, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,**10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభో దయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: **ఇద్దరమ్మాయిలతో,** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **బుజ్జిగాడు.**

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **శ్రీరామదాసు, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **నీకు నేను నాకు నువ్వు, సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

నివారణకు..

★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిఫైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, అర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలంపైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. **– న్యూస్‌టుడే, హాలహర్వి**

మీన వేషాలే!

- డ్యాంలో 60 టీఎంసీల వరకు నీటి నిల్వ
- సాగు నీటి విడుదలలో తాత్సారం
- స్పందించని జిల్లా ప్రజాప్రతినిధులు
- నేడు సాగునీటి సలహా సంఘం సమావేశం



పశ్చిమ పల్లెల వరప్రదాయని ఎల్‌ఎల్‌సీ కాల్వ. దీని కింద సుమారు 120 గ్రామాలు తాగునీటిపై ఆధారపడ్డాయి. లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. తుంగభద్ర డ్యాం నుంచి ఏటా సాగుకు ఆగస్టు మొదటి, రెండు వారాల్లో ఎల్లెల్సీకి నీటిని విడుదల చేసేవారు. ఇటీవల జలాశయంలో నీటిమట్టం అంతంతమాత్రంగా ఉండడంతో సాగుకు కష్టమైంది. ప్రస్తుతం వర్షాలు పడి డ్యాంలో నీటి నిల్వ ఉన్నప్పటికీ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రజాప్రతినిధులు సైతం స్పందించడం లేదు. ఈ క్రమంలో మంగళవారం సాగునీటి సలహా సమావేశం జరగనుండడంతో అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. నీటిని విడుదల చేస్తే కష్టాలు తీరుతాయని భావిస్తున్నారు.

- న్యూస్‌టుడే, హాలహర్వి

జిల్లాలో ఎల్లెల్సీ కాల్వ ఆధారంగా లక్ష ఎకరాలకు పైగా ఏటా సాగయ్యేది. గత కొన్నేళ్లుగా తుంగభద్ర జలాశయానికి నీరు అంతంతమాత్రంగానే వస్తుండడంతో పంటల సాగు గగనంగా మారింది. గతేడాది కేవలం ఒక పంటకు మాత్రమే సాగునీరు అందించారు. పంట చివరి దశలో ఉన్న సమయంలో డ్యాంలో నీరు అడుగంటడంతో ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిని అమలుచేశారు. ఈ ఏడాది పరిస్థితి మరింత దయనీయంగా మారింది. చినుకుజాడ లేకపోవడంతో నీటి విడుదలపై ఇప్పటివరకు స్పష్టత కానరావడం లేదు. ఫలితంగా అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కర్నూలు నగరవాసులు తాగునీటికి అల్లాడుతుండడంతో జిల్లా అధికారుల వినతిమేరకు తుంగభద్ర జలాశయం నుంచి దిగువ కాల్వకు 2 టీఎంసీల నీటిని పది రోజుల కిందట విడుదల చేశారు. అప్పుడు డ్యాంలో 50 టీఎంసీల వరకు నీటి నిల్వ ఉండేది. నీటి విడుదల కంటే రెండు రోజులు ముందు బెంగళూరులో సాగునీటి సలహా సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సాగుకు నీటిని విడుదల చేయలేమంటూ అధికారులు నిర్ణయించారు. సమావేశం జరిగిన వారం రోజుల తర్వాత డ్యాంకు నీటి రాక పెరగడంతో మంగళవారం మరోసారి సమావేశమవుతున్నారు.



దిగువ కాల్వలో నీటి ప్రవాహం

పెరిగిపోతున్న నానాయకట్టు

తుంగభద్ర జలాశయం పరిధి నుంచి దిగువ కాల్వ కింద కర్ణాటక ప్రాంతంలో సుమారు 50 వేల ఎకరాలకుపైగా, ఆంధ్రాలో ఒకటిన్నర లక్ష ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఇందులో ఆయకట్టుకు నీరు అందేది 30 శాతం మాత్రమే. కర్ణాటక ప్రాంతంలో దిగువ కాల్వ పరిధిలో ఆయకట్టు భూమి కంటే పదింతల నానాయకట్టు పెరిగిపోయింది. దీంతో రైతులు ఎవరికివారు పెద్దఎత్తున జలచౌర్యానికి పాల్పడుతున్నారు. మరోవైపు ఈ ఏడాది నుంచి దీనిని నివారించే ఉద్దేశంతో కాల్వకు కుడివైపు రహదారికి లక్షలాది రూపాయలతో మరమ్మతులు చేశారు. నీటి చౌర్యాన్ని అరికట్టేందుకు డ్యాం అధికారులు చర్యలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా జలాశయం ఎగువన వర్షాలు పడకపోవడంతో సాగునీటికి నీరు విడుదల చేయడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారు.

గతేడాది ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి

గతేడాది ఆగస్టు మొదటి వారంలో 51 టీఎంసీల నీరు ఉన్న సమయంలో సాగు కోసం నీటిని విడుదల చేశారు. నీటి నిల్వలు తగ్గి తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉంటుందని భావించి అధికారులు డ్యాం నుంచి దిగువ కాల్వకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ద్వారా విడుదల చేశారు. దీంతో పంటలకు కొంత నష్టం జరిగినప్పటికీ మిరప, పత్తికి మేలు జరిగింది. గతేడాదిలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటి విడుదలపై ప్రస్తుతం అధికారులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. దీంతో దిగువ కాల్వ కింద భూములు ఉన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రెండు సార్లు సాగునీటి సలహా సంఘం సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ సాగునీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నేటి సమావేశంపైనే ఆశలన్నీ..

కర్ణాటకలో కాల్వకు నీటి విడుదలపై బళ్లారి, రాయచూరు జిల్లాలకు చెందిన మంత్రులు సమావేశంలో పాల్గొన్నప్పటికీ రైతులకు న్యాయం చేయడంలో విఫలమయ్యారు. గత కొన్ని రోజులుగా అక్కడ నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. అక్కడి ప్రజాప్రతినిధులపై రైతుల ఒత్తిడి తీవ్రంగా ఉంది. ఇక్కడి నేతలు మాత్రం దీనిపై ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు. ఈ క్రమంలో మంగళవారం జరిగే సాగు నీటి సలహా సమావేశంలో సాగు నీటికి సంబంధించి తప్పనిసరిగా నీటి విడుదలపై చర్యలు తీసుకొనే అవకాశముంది. ఈ సమావేశం పైనే అన్నదాతలందరూ ఆశలు పెట్టుకున్నారు.

మన ప్రజాప్రతినిధులు స్పందించాలి

- పడదయ్యస్వామి, జె.హోస్సళ్లి



దిగువ కాల్వకు గతేడాది ఈ సమయానికి నీటిని విడుదల చేశారు. దీంతో అప్పుడు వరి సాగు చేశాం. ఈ ఏడాది ఇప్పటివరకు సాగు నీటిని విడుదల చేయలేదు. ఫలితంగా పంటలు సాగు చేయకుండా ఎదురుచూస్తున్నాం. మంగళవారం జరిగే సమావేశంలోనైనా రైతులకు న్యాయం చేసేలా నిర్ణయం తీసుకోవాలి. మన ప్రజాప్రతినిధులు సైతం స్పందించి ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. లేకుంటే భూములన్నీ బీళ్లుగా పెట్టుకోవాల్సిందే.

నీటిని విడుదల చేయాలి

- మల్లప్ప, జె.హోస్సళ్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు



జలాశయంలో గతేడాది నీరు తక్కువగా ఉన్నప్పటికీ సాగునీటిని విడుదల చేశారు. గతేడాది కన్నా ఈ ఏడాది నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ నీటిని వదలకుండా అధికారులు వాయిదా వేస్తూ వస్తున్నారు. ఫలితంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పొలాలన్నీ బీళ్లుగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా స్పందించి నీటిని ఇస్తే పంటలు సాగుచేసుకుంటాం.



సమీక్ష నిర్వహిస్తున్న ఆసుపత్రి పర్యవేక్షకులు డా.చంద్రశేఖర్

స్వైన్‌ఫ్లూ, డెంగీ చికిత్సలకు ప్రత్యేక చర్యలు

- ఆసుపత్రి పర్యవేక్షకులు డా.చంద్రశేఖర్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: పక్క రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ కేసులు నమోదవుతున్నాయని.. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఇందుకు అవసరమైన మందులు, ప్రత్యేకవార్డు సిద్ధం చేయాలని కర్నూలు పెద్దాసుపత్రి పర్యవేక్షకులు డా.చంద్రశేఖర్ అన్నారు. ప్రత్యేకంగా జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.నరసింహులు ఆధ్వర్యంలో కమిటీ పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. సోమవారం పర్యవేక్షకుల ఛాంబర్‌లో స్వైన్‌ఫ్లూ, డెంగీ, ఇతర వైరల్ జ్వరాలపై వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల విభాగం, గైనిక్, ఊపిరితిత్తుల విభాగం, ఈఎన్‌టీ, మైక్రోబయాలజీ విభాగాధిపతులతో కూడిన కమిటీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా స్వైన్‌ఫ్లూ వార్డు ఏర్పాటుతోపాటు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ వారంలో ఆసుపత్రిలో 10 డెంగీ కేసులు నమోదయ్యాయని, ఆసుపత్రికి వచ్చిన కేసులకు ప్రత్యేకంగా చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో డా.రమాదేవి, డా.ఇందిర, డా.మహేంద్రకుమార్, డా.సురేఖ, డా.శ్రీధర్, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్రలో చేరిన వర్షం నీరు

మంత్రాలయం, న్యూస్‌టుడే: **మూడు** రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర నదిలో వరద నీరు చేరాయి. సూగూరు వాగు, ఎగువ భాగంలో కోసిగి, కౌతాళం మండలాల నుంచి వర్షం నీరు నదికి చేరాయి. దీంతో నదిలో ప్రవాహం పెరిగింది. కొద్ది రోజుల క్రితం కర్ణాటకలో కురిసిన వర్షాలతో వచ్చిన నీటితో నదిలో తీసిన గుంతలు నిండాయి. ప్రస్తుతం వస్తున్న నీటితో ప్రవాహం మొదలైయింది. దీంతో భక్తులు, తీరంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2500-3000 క్యూసెక్కుల ప్రవాహం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



మంత్రాలయం వద్ద ప్రవహిస్తున్న నది

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గత నెలలో జరిగిన సాధారణ బదిలీల్లో బదిలీ పొందిన ఉపాధ్యాయులను నిబంధనల మేరకు రిలీవ్ చేయాలని ఆర్‌జేయూపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ సోమవారం జిల్లా విద్యాధికారులకు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత నెలలో బదిలీ పూర్తయినా నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో రిలీవ్ చేయలేదని ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగిసినందున వారిని తక్షణమే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.